# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షాను కలసిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

లోపలి పేజీలో


విజయవాడ | సంపుటి:13 | సంచిక:195 | ఆదివారం | డిసెంబర్ 08, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana



# ఓ మానవతావాది.. సరిలేరెవ్వరు మీకు




(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

"మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతంస్వాగతం స్వాగతంబ్రతుకు అర్థం తెలియచేసిన మంచి మనిషికి స్వాగతం స్వాగతం స్వాగతంకారుమబ్బులు ఆవరించిన కటిక చీకటి జీవితంలోవెలుగులను ప్రసరింపచేసిన కాంతిమూర్తి స్వాగతంఅంతు తెలియని వేతనలతో అలమటించే ఆర్తజనులకుకొత్త ఊపిరి అందజేసిన స్నేహశీలి స్వాగతంపనికిరారని పారవేసిన మోడువారిన జీవితాలకుచిగురుటాశల దారి చూపిన మార్గదర్శి స్వాగతంమానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతంస్వాగతం స్వాగతంబ్రతుకు అర్థం తెలియచేసిన మంచి మనిషికి స్వాగతం స్వాగతం స్వాగతం"ఈ పాట నేటి భారతం సినిమాలోనిది.దీని అర్థం పరమార్థం తెలిస్తే సగటు మనిషి జీవితం ఏమిటో అర్థ మవుతుంది. అయితే సరిగ్గా ఈ చరణాలను కించ పరిచే విదంగా సభ్య సమాజం తలదించుకునేలా నేటి పోలీస్ వ్యవస్థ లో కొంతమంది అధికారులు ఉండటం ఆయా ప్రాంత ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమని చెప్పాలి. ఎందుకిలా చెప్పవలసి వస్తుందంటే ప్రభుత్వం సమాజం లో జరిగే అతి క్రూరమైన సంఘటనలు పట్ల కఠినంగా వ్యవహరించమని సమాజ హితముకు హాని తలపెట్టే ఎంతటి వారినైనా చట్టానికి లోబడి ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పదే పదే చెబుతూ పోలీసు వ్యవస్థ కు ప్రత్యేక అదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ మేర డీజీపీ నగర పోలీస్ కమిషనర్ నిరంతర పర్యవేక్షణ చేస్తూ సంఘం లో అగౌరవం గా ప్రవర్తించే ఏ ఒక్కరిని ఉపేక్షించేది లేదని మొత్తుకుంటున్నారు కానీ మాచవరం పోలీసు స్టేషన్ లో సంఘటన సిగ్గు చేటు గా అనిపిస్తుంది. సమాజంలో ఎంతో కొంత విలువలు విశ్వసనీయత తో ఉంటూ పోలీసు వ్యవస్థ పై ఉన్న నమ్మకంతో భవానిపురం పోలీసు స్టేషన్ టార్గెట్ చేస్తూ సామాజిక మాధ్యమాల్లో నీచాతి నీచంగా కొన్ని పోస్టులు పెడుతుంటే ఓపారుడిగా స్పందించి నాటి సీపీ పిహెచ్డి రామకృష్ణ, నాటి వెస్ట్ డీసీపీ హరికృష్ణ లతో చర్చించగా

మిగతా 2లో




-అనేక కేసులున్న అడవారిపై అసత్యాలు వ్రాసినా అంతా మాములే అంటుంటే ..

-అందుకే ఆ లేడి పోలీస్ ఆత్మహత్య చేసుకోబోయిందా

-కూటమి ప్రభుత్వం కొత్త చట్టాలు కొందరికేనా...

-లేక ఈయన చట్టాలు వేరే ఉన్నాయా..

-న్యాయం కావాలంటే కోర్టు కెళ్లాలని అంటుంటే..

-సీపీ గారు సూచనలు కూడా సరి చూసుకోరా. .

-అఫెన్స్ జరిగితే అప్పుడు ఆలోచన చేస్తారా..

-తన్నుకు చస్తే తాఫీగా వస్తారా ..

-ఫిర్యాదిస్తే పట్టించు కోకపోతే పొడుచుకు చస్తే చూస్తూ ఉంటారా..

-అబద్దానికి అండ అన్యాయానికి పరాకాష్ట కాదా ..

-ఆదిలోనే అరికట్టేందుకు అడ్డంకులే మిటీ..

-ఈ అలసత్వం ఇంకెన్ని అన్యాయాలకు దారితీస్తుంది

-బైన్డోవర్ కు మరింత భరోసా ఇస్తారా..

-ఓ సీఐ సారు ఏమిటీ విచిత్రం...

-ఎందుకిలా ఛిద్రం చేస్తారు...

## కృష్ణా జలాలతో నల్గొండ సస్యశ్యామలం.. అదే మా లక్ష్యం : సీఎం రేవంత్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-



ప్రజాపరిపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లాలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి... జిల్లా కేంద్రంలోని జివి గూడెంలో వైద్య కళాశాల ప్రారంభోత్సవం, నర్సింగ్ కళాశాల శంకుస్థాపన చేశారు. అనంతరం గంధంవారి గూడెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు.''తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేదని.. ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి నల్గొండ వ్యక్తే అని స్మరించుకున్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడల్లా సాయుధ పోరాటం గుర్తొస్తుందని సీఎం రేవంత్ అన్నారు. రజాకార్ల ఆగడాలకు ఎదురొడ్డి నిలిచిన జిల్లా నల్గొండ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కేసీఆర్ ఎప్పుడైనా ప్రతిపక్ష పాత్ర పోషించారా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. కేసీఆర్ నిర్లక్ష్యం కారణంగా నల్గొండ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పూర్తి చేసి ఉంటే.. నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్య పరిష్కారమయ్యేది అన్నారు. కానీ, కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నల్గొండ వాసులకు ఎక్కువ నష్టం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ జిల్లాలో కృష్ణా జలాలు ప్రవహించేలా చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి దేశానికే మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. వరి పండిస్తే ఉరే అని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్నాం అని తెలిపారు.2.70లక్షల ఎకరాల్లో సన్న వడ్లను నల్గొండ జిల్లా రైతులు పండించారని.. వరి పంటలో నల్గొండ జిల్లా నెంబర్ వన్ అని తెలిపారు. వ్యవసాయం అంటే పండుగ అనేలా తమ ప్రభుత్వం చేస్తోంది" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రండి.. కేసీఆర్‌కు మంత్రి పొన్నం ఆహ్వానం

సచివాలయంలో ఏర్పాటు చేయబోయే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధమైంది. ఈనెల 9వ తేదీన విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి రావాలని.. మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రభుత్వం ఆహ్వానించింది. మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా వెళ్లి కేసీఆర్‌ను ఆహ్వానించారు.



2

## సైనికుల నిస్వార్థ సేవకు కృతజ్ఞతలు : ఖర్గే, రాహుల్

2

## ఎంవీఏ కూటమి నుంచి వైదొలగిన సమాజ్‌వాదీ పార్టీ

## జగన్ తో పాటు అదానీని కూడా అరెస్ట్ చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా?: షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-



ప్రభుత్వంపై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల విమర్శలు గుప్పించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రభుత్వం సిట్ వేయడం సంతోషకరమైన విషయమని ప్రశంసించిన షర్మిల... వైసీపీ హయాంలో సోలార్ విద్యుత్ ఒప్పందాలలో జరిగిన రూ. 1,750 కోట్ల ముడుపులపై ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ... అదానీ అక్రమ ఒప్పందాలపై ఎందుకు పెట్టడం లేదని అడిగారు. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా? అని ప్రశ్నించారు. సీఎం జగన్ లంచాలు తీసుకున్నారని అమెరికా దర్యాప్తు సంస్థలు నివేదిక ఇచ్చాయని...

మిగతా 2లో

## 10వ తరగతిలో ఫెయిల్ అయ్యాను... ఆ తర్వాత కసి పెరిగింది -మంత్రి నారాయణ

2

# పిల్లలు స్కూలుకు రాకపోతే తల్లిదండ్రుల ఫోన్ కు మెసేజ్





ప్రజాభూమిప్రతినిధి,బాపట్ల: రాష్ట్ర వ్యాప్తంగా 45,094 ప్రభుత్వ పాఠశాలల్లో ఒకేసారి మెగా పేరెంట్ టీచర్ మీటింగులు నిర్వహించారు. ఇందులో కోటి 20 లక్షల మంది పాల్గొన్నారు.బాపట్ల మున్సిపల్ స్కూల్ లో జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో ముఖ్య మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ మెగా పేరెంట్ టీచర్ మీట్ తో ఆంధ్రప్రదేశ్ ఒక చరిత్ర సృష్టించిందని సీఎం చంద్రబాబు అన్నారు. బాపట్ల లోని మున్సిపల్ హై స్కూల్ లో మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ లో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. విద్యార్థులతో సీఎం చంద్రబాబు ముచ్చటించడం తో పాటు వారి ప్రగతి నివేదికలు పరిశీలించారు. తర్వాత తల్లిదం డ్రులు, పూర్వవిద్యార్థుల సూచనలు, సలహాలను విన్నారు. పేరెంట్స్ మీటింగ్ అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రుల సహపంక్తి భోజనాలకు 23 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ విద్యార్థులతో కలిసి భోజనం చేయనున్నారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భారత దేశ గొప్ప సంపద కుటుంబ వ్యవస్థ అని సీఎం చంద్రబాబు అన్నారు.

మిగతా 2లో

-విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టి వ్యసనాలకు దూరంగా ఉండాలి

-రాష్ట్రంలో డ్రగ్స్ అనే మాట వినబడకుండా ఉండేందుకు ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేశాం

-మెగా పేరెంట్స్ ..టీచర్స్ సమావేశంలో సీఎం చంద్రబాబు వెల్లడి

-బాపట్ల మున్సిపల్ హైస్కూల్ లో తరగతులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించిన ముఖ్యమంత్రి

-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన చంద్రబాబు



2

## పాఠశాలల స్థలాలు కబ్జాకు పాల్పడే వారిపై గూండా యాక్ట్ కింద కేసులు

-కడప జిల్లాలో పాఠశాలల్లో ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్

- ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ స్కూల్స్ కి ధీటుగా ఎదగాలి

-మాదకద్రవ్యాల వ్యాప్తి, సామాజిక మాధ్యమాల పట్ల తల్లిదండ్రుల్లో అప్రమత్తత అవసరం

-కడప తాగు నీటి కష్టాలు తీర్చేందుకు కృషి చేస్తాం

-కడప మున్సిపల్ హైస్కూల్ వంటశాల నవీకరణకు సొంత ట్రస్ట్ నుంచి నిధులు

-కడప మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



## మెగా డీఎస్సీ ద్వారా ఆరునెలల్లో టీచర్ పోస్టుల భర్తీ!

-సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్లుగా ఉంది!

-చంద్రబాబు ఆలోచనలతో ఎపి మోడల్ విద్యావ్యవస్థ

-రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం

-విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలపై పాఠాలు

-మెగా పేరెంట్స్ – టీచర్స్ సమావేశంలో మంత్రి లోకేష్

ప్రజాభూమి

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రండి..

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగనుంది. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి.. ఆహ్వాన పత్రికను అందజేశారు.కేసీఆర్ నివాసానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ బృందానికి.. మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వంశీధర్ రావు తదితరులు స్వాగతం పలికారు. తన నివాసానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కేసీఆర్ ఆతిథ్యమిచ్చి గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి ఢిల్లీలో జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను ఇరువురు నేతలు నెమరు వేసుకున్నారు.తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు అంతా సిద్ధమైంది. ఎల్లుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. తెలంగాణ తల్లికి సంబంధించిన ఒక ఫొటోను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఫొటోలో ఆకుపచ్చ చీరలో తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. మెడలో కంటె, బంగారు ఆభరణాలు ఉన్నాయి. ఎడమ చేతిలో వరి, మొక్కజొన్న కంకులు, జొన్నలు ఉన్నాయి. చెవులకు కమ్మలతో నిండుగా ఉంది.

# ఓ మానవతావాది.. సరిలేరెవ్వరు మీకు

మొదటిపేజీ తరువాయి

సంబంధిత వ్యక్తులపై బైన్డోవర్ కేసులు నమోదు చేసి ఇక మీదట ఇలాంటి పునరావృతం అయితే తదుపరి చర్యలు గట్టిగా ఉంటాయని హెచ్చరికలు చేయడం జరిగింది.అది మనసులో పెట్టుకుని పగబట్టిన ఓ వర్గం లోని ఓ వ్యక్తి తనకు ఉన్న ఓ పేపర్ లో అడ్డగోలు రాతలు రాస్తూ ఆనాటి సీపీలని సైతం కించ పరిచేలా రాయడం జరిగింది. దానిపై పిర్యాదు చేసిన స్పందించలేదు. సదరు వ్యక్తి పై భవాని పురం పీస్ లో ఉన్న కేసులు కొన్ని మాత్రమే అవి ఎన్నో ఆవేవిమిటో తెలిస్తే ప్రజలు చీదరించుకుంటారు. ఆ వ్యక్తి ఇంకొక వ్యక్తి తో కలిసి సామాజిక మాధ్యమాల్లో సమాజం హర్శించని విదంగా పోస్టులు పెట్టడం తో పాటు ఓ పేపర్ ను మార్ఫింగ్ చేసి ఇతరులని రెచ్చగొట్టి వ్యక్తి గత దాడులు చేసుకునేలా ప్రేరేపించడం జరిగింది.

అది చాలదన్నట్టు కుటంబము లోని మహిళలు ను కూడా అతి నీచంగా కించ పరిచేలా పోస్టులు పెట్టడం జరిగింది. దీనిపై స్పందనలో పిర్యాదు ఇస్తే ఏసీపీ కి అటాచ్ చేస్తే ఆయన మాచవరం సిఐ కి బదిలీ చేసారు.పిర్యాదు చూసి ఎస్ సీఐ స్పందించి అమ్మో అయ్యో ఏమిటీ ఈ ఘోరం నేరం అని పైన చెప్పిన పాటలోని మాన వత్వం పరిమలించిన మూర్తి గా బిల్డప్ చ్చాడు. తెల్లారింది సీన్ మారిపోయింది. శాంతి చర్చలు జరుపుకునెలా సెటిల్ మెంట్ కు ఆహ్వానించాడు.ఇదెక్కడి న్యాయమో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. అదేమయిన అలు మగల సమస్య కాదుగా శాంతి చర్చలు జరిపి ఆ కుటుంబములో శాంతిని నింపడానికి. అనేక నెరమయ ఆరోపణలు ఎదుర్కొంటూ బైన్డోవర్ కేసు నిబంధనలు ఉల్లగించి సిపి అదేశాలని భేఖాతార్ చేసి ఆడవాళ్లని అతి నీచమైన భాషతో ఒక కుటుంబం చిన్నా భిన్నం అయ్యేలా నీచమైన పోస్టులు పెట్టిన వారితో చర్చలు అంటే న్యాయం నడి వీధిలో అంగడి సరుకు అయ్యిందా అన్న అనుమానాలు వ్యక్తమవు తున్నాయి ఈ అధికారి తీరు చూసి. సాక్షాత్తు రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం సోషియల్ మీడియా పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసి పిటిషనర్ కు అపరాధ రుసుము విధించిన ఈ అధికారులు కు వేరే న్యాయ స్థానం ఉందా అన్న అనుమానాలకు దారి తీస్తున్నారు.అంటే సమాజంలో పొడుచుకు చస్తేనో.. లేక కొట్టుకు చస్తేనో చర్యలు తీసుకుంటామని అనే విదంగా ఈ సీఐ మాటల మర్మం ఉంటే ఇంకేమి ఈ అధికారులను ఇంకెమనాలో అర్థం కాని పరిస్థితి. ఈ అధికారుల తీరు చూసి పిర్యాదు దారులు ఏమి చేయాలో పై అధికారులే చెప్పాలి మరి.

## సైనికుల నిస్వార్థ సేవకు కృతజ్ఞతలు : ఖర్గే, రాహుల్

న్యూఢిల్లీ : శనివారం సాయుధ దళాల పతాక దినోత్సవం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ దేశం కోసం నిస్వార్థంగా సేవ చేసిన సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు వారు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.'సాయుధ దళాల సభ్యులందరికీ, వారి కుటుంబాలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. రాబోయే సంవత్సరాల్లో వారు విజయం సాధించాలని, కీర్తి గడించాలని, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను' అని ఖర్గే పోస్టులో పేర్కొన్నారు.'సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా భారత దళాలకు చెందిన పురుషులు, మహిళల ధైర్యానికి, సంకల్పానికి సెల్యూట్ చేస్తున్నాను. మీ లెక్కకు మించిన త్యాగాలు, అంకితభావం మన దేశాన్ని సురక్షితంగా ఉంచుతాయి. అందరికీ స్ఫూర్తినిస్తాయి' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## ఎంవీఏ కూటమి నుంచి వైదొలగిన సమాజ్‌వాదీ పార్టీ

ముంబై: మహారాష్ట్రలో ప్రతిపక్షమైన మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమికి సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) షాక్ ఇచ్చింది. ఆ కూటమి నుంచి ఎస్పీ పార్టీ వైదొగాలని నిర్ణయించుకున్నట్లు ఎస్పీ ఎమ్మెల్యే అబూ అజ్మీ శనివారం ప్రకటించారు. ఈ కూటమిలోని శివసేన (యుబిటి) హిందూత్వ అజెండాను అవలంబించడంతోనే ఎస్పీ పార్టీ వైదొలుగుతున్నట్లు ఆయన తెలిపారు.కాగా, 'మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల విషయంలోనూ, ఆ తర్వాత ఎన్నికల ప్రచారంలోనూ ఎంవిఎ కూటమిలో సమన్వయం లేదు. అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి తర్వాత, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే అంతర్గత సమావేశంలో హిందుత్వ అజెండాను దూకుడుగా కొనసాగించాలని తన నాయకులు, పార్టీ కార్యకర్తలకు చెప్పారు. ఈ చర్యల్లో భాగంగానే డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేతకు అనుకూలంగా ఆ పార్టీ సోషల్ మీడియాలో సందేశాన్ని పోస్ట్ చేసింది. దీన్ని మేం సహించబోం. శివసేన పార్టీ వైఖరితోనే మేం ఎంవీఏతో కొనసాగకూడదని నిర్ణయించుకున్నాం' అని ఆయన అన్నారు.నేడు జరిగిన అసెంబ్లీ సమావేశాలను ప్రతిపక్ష ఎమ్మెల్యేలు బహిష్కరించారు. అయితే ఎంవిఎ ఎమ్మెల్యేల పిలుపును ధిక్కరించి సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యేలు అటూ అసిమ్ అజ్మీ, రైస్ షేక్‌లు ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు.

## 10వ తరగతిలో ఫెయిల్ అయ్యాను... ఆ తర్వాత కసి పెరిగింది: మంత్రి నారాయణ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తన విద్యా సంస్థల ద్వారా లక్షలాది మంది విద్యార్థులకు విద్యను అందిస్తున్న మంత్రి నారాయణ సంచలన విషయాన్ని వెల్లడించారు. 1972లో తాను 10వ తరగతి ఫెయిల్ అయ్యానని ఆయన తెలిపారు. ఈ తర్వాత తనలో కసి పెరిగిందని డిగ్రీ, పీజీలో ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ గా తయారయ్యానని చెప్పారు. నెల్లూరులోని బీవీఎస్ గాల్స్ హైస్కూల్లో ఈరోజు జరిగిన పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. మార్కులు తక్కువ వచ్చాయని పిల్లలను తిట్టకూడదని... వారు బాగా చదువుకునేలా ప్రోత్సహించాలని నారాయణ చెప్పారు. రాష్ట్రంలో 45,094 స్కూళ్లలో 36 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మీటింగ్ లు జరపడం గొప్ప విషయమని చెప్పారు.

## జగన్ తో పాటు అదానీని కూడా అరెస్ట్ చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా?: షర్మిల

మొదటిపేజీ తరువాయి

నిజాలను నిగ్గు తేల్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. ఈ అంశంపై మౌనం వహిస్తున్నారని... విచారణ చేయకుండా ఉంటున్నారని విమర్శించారు. జగన్ తో పాటు అదానీని కూడా అరెస్ట్ చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా? అని ప్రశ్నించారు.సెకీతో కుదుర్చుకున్న ఒప్పందాల్లో భారీ అవినీతి ఉందని టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోపించిందని... పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారని ఆనాడు మీరు అనలేదా? అని ప్రశ్నించారు. గుజరాత్ లో రూ. 1.99కి దొరికే సౌర విద్యుత్ ను గత ప్రభుత్వం రూ. 2.49కి ఎలా కొనుగోలు చేసిందంటూ టీడీపీ ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. ఈ డీల్ ను రద్దు చేయాలని కోరుతూ ప్రస్తుత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో హైకోర్టులో కేసు కూడా వేయించారని షర్మిల అన్నారు. అదానీకి జగన్ అమ్ముడుపోయారని... దీనిపై విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని చెప్పారు. ముడుపుల వ్యవహారంపై ఫాస్ట్ ట్రాక్ విచారణ జరిపించాలని... సోలార్ పవర్ డీల్ ను వెంటనే రద్దు చేయాలని కోరారు.

# పిల్లలు స్కూలుకు రాకపోతే తల్లిదండ్రుల ఫోన్ కు మెసేజ్

మొదటిపేజీ తరువాయి

నైతిక విలువలతో పిల్లలను పెంచాలన్నారు. ప్రైవేటు స్కూల్స్ కి ధీటుగా ప్రభుత్వ పాఠశాలలని తయారు చేసి, పిల్లలని ప్రయోజకులని చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదన్నారు. పిల్లలు స్కూలుకు రాకపోతే ఫోన్‌కు మెసేజ్ వచ్చే ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరీక్షా ఫలితాలు, ఆరోగ్య విషయాలు కూడా తల్లిదండ్రుల ఫోన్‌కు మెసేజ్‌లు వస్తాయన్నారు. తల్లిదండ్రులు పనుల్లో పడి పిల్లల చదువును నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. మన ముందు ఉన్న టెక్నాలజీ, అవకాశాలతో ఏదైనా సాధించగలమన్నారు. కొత్త విషయాలు నేర్చుకోవాలి, నాలెడ్జ్ పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. మన సంస్కృతిలో తల్లి, తండ్రి, గురువుకి అధిక ప్రాధాన్యత ఉందన్నారు. అలాంటి తల్లి, తండ్రి, గురువుని అందరినీ కలిపి ఈ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ పెట్టడం చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు. పిల్లల చదువును తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలని సీఎం చంద్రబాబు సూచించారు. పిల్లలు స్మార్ట్‌ఫోన్లకు బానిసలు కాకుండా జాగ్రత్తగా వహించాలన్నారు. డ్రగ్స్ వ్యసనానికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మానవ సంబంధాలను మాదక ద్రవ్యాలు నాశనం చేస్తాయని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. డ్రగ్స్ వ్యతిరేక పోరాటం స్కూళ్ల నుంచే ప్రారంభం కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

# మెగా డిఎస్సీ ద్వారా ఆరునెలల్లో టీచర్ పోస్టుల భర్తీ!

ప్రజాభూమిప్రతినిధి,బాపట్ల:

బాపట్ల: అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం. ఆరునెలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తిచేస్తాం. ఈ క్రమంలో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించబోతున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ చూస్తుంటే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్టుగా ఉందని మంత్రి లోకేష్ అన్నారు. మెగా పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్ లో భాగంగా బాపట్ల మున్సిపల్ హైస్కూలులో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మిమ్మల్ని చూసిన తరువాత నాకు నా స్కూల్ డేస్ గుర్తు వచ్చాయి. చిన్నప్పుడు మా స్కూల్ లో పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ జరిగితే మా అమ్మ వచ్చేవారు. మా నాన్న అప్పటికే రాష్ట్రానికి టీచర్ కాబట్టి నా స్కూల్ కి రావడానికి ఆయనకి టైం ఉండేది కాదు. పిల్లల్లో నాకు దేవుడు కనిపిస్తాడు. పిల్లలంతా నా కొడుకు దేవాన్ష్ లాగే అనిపిస్తారు. మా వాడు హైదరాబాద్ నేను అమరావతి. వాడితో ఆడుకోవడం కూడా కుదరడం లేదు. ఎంత ఒత్తిడిలో ఉన్నా...ఎన్ని పనులు ఉన్నా..పిల్లలు కనిపిస్తే నేను ఆగిపోతాను. సరదాగా కాసేపు వాళ్లతో ఆడుకుంటాను. పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ మంత్రిని కావడం నా అదృష్టం. ఏ వృత్తి చేపట్టిన వారైనా వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. ఉపాధ్యాయులంటే నాకు ఎంతో గౌరవం. జాతిపిత మహాత్మాగాంధీజీ చెప్పినట్లు విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని మా ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి విజనరీ ఆలోచనలతో మన విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉండేలా ఆంధ్ర మోడల్ తీసుకొస్తున్నాం.

### మెగా పిటిఎం ద్వారా బలమైన బంధం

మెగా పిటిఎం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు మధ్య బంధం బలపడుతుంది. ఒక వ్యవస్థ బాగుపడాలంటే...అందులో అందరూ భాగస్వామ్యం అవ్వాలి. విద్యా వ్యవస్థ ఆదర్శంగా ఉండాలంటే సమాజ భాగస్వామ్యం తప్పనిసరి అని సీఎం గారు చెప్పారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాలు, సూచనలతో బడి భవిష్యత్తు కోసం చదివే పిల్లలు-వారి తల్లిదండ్రులు, చదువు చెప్పే ఉపాధ్యాయులు-గైడ్ చేసే హెడ్మాస్టర్లు, పాఠశాల యాజమాన్య కమిటీలు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. ఇదే లక్ష్యంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం రాష్ట్రమంతా ఒకేరోజున పండగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నాం.

### మన పేరెంట్ – టీచర్ మీటింగ్ ఒక చరిత్ర

పేరెంట్-టీచర్ మీటింగులు అన్ని చోట్లా జరుగుతాయి..కానీ మన పేరెంట్-టీచర్ మీటింగ్ ఒక రికార్డు. రాష్ట్రమంతా ఒకేసారి వేలాది స్కూళ్లలో, లక్షలాది విద్యార్థులు-టీచర్లు-తల్లిదండ్రులు సమావేశం కావడం ఒక చరిత్ర. రాష్ట్ర వ్యాప్తంగా 45094 ప్రభుత్వ, మరియు ఎయిడెడ్ పాఠశా లలలో ఒకేసారి నిర్వహిస్తున్నాం. ఇందులో 35 లక్షల మంది విద్యార్థులు, 71 లక్షల తల్లిదండ్రులు, 1,88,266 మంది ఉపాధ్యాయులు, 50 వేలకు పైగా ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సమావేశాలతో బడితో తల్లితండ్రులకు ఆత్మీయ బంధంఏర్పడుతుంది.విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. ఈ సమావేశం ద్వారా పాఠశాలల సమస్యలు తెలుస్తాయి. పిల్లలు ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులకు తెలుస్తుంది. విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందిస్తున్నాం.హెల్త్ డిపార్ట్మెంట్ సహకారంతో కొన్ని టెస్టులు చేసి ఆ రిపోర్ట్ కూడా పొందుపరుస్తున్నాం. దీని వల్ల విద్యార్థుల ఆరోగ్యం ఎలా ఉందో తల్లిదండ్రులు, టీచర్లకు తెలుస్తుంది. పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవడానికి దీనిద్వారా ఆస్కారమేర్పడుతుంది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నాపై పెట్టారు. విద్యాశాఖ అంటే ఎన్నో సవాళ్లతో కూడినది...అయినా ఛాలెంజ్ గా తీసుకుని నిర్వహిస్తున్నాను. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నాం.

### మా ప్రభుత్వానికి రంగుల పిచ్చి లేదు

చంద్రబాబు గారి నేతృత్వంలోని మా ప్రభుత్వానికి రంగులు - ఫొటోల పిచ్చి లేదు. నేను మంత్రి అయిన వెంటనే ఫొటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేసాను. స్కూల్స్ లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదు అని నిర్ణయం తీసుకున్నాను. రాజకీయ కార్యక్రమాలకు పిల్లల్ని తీసుకొని వెళ్ళకూడదు అని స్ట్రిక్ట్ గా చెప్పాను. విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తుచేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నాం. 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రూ. 944 కోట్లతో ఉచితంగా"సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్స్"పంపిణీ చేశాం. "డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం"క్రింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాల ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నాం.

### బోధనేతర పనిభారాన్ని తొలగించాం

ఉపాధ్యాయులు చదువు మాత్రమే చెప్పాలి, మరుగుదొడ్లు, భోజనం ఫోటోలు తీయడం వారి బాధ్యత కాదు. దీనిపై ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాం. రాష్ట్రంలో టీచర్లు చదువు మాత్రమే చెప్పాలి ఇతర పనులు, పనికిమాలిన యాప్స్ తొలగించాలని నిర్ణయం తీసుకున్నాం. ఆంధ్రా మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందిస్తున్నాం. పిల్లలను పిడుగులను తయారు చేసే బాధ్యత నాది. కేజీ టూ పీజీ కరికులం మారుస్తున్నాం. చదువు తో పాటు నైతిక విలువలు చాలా ముఖ్యం. మహిళల్ని గౌరవించడం చిన్న వయస్సు నుండే నేర్పించాలి. ముందు సమాజం లో మార్పు రావాలి. కొందరు చేతికి గాజులు వేసుకున్నావా అని మాట్లాడతారు, అమ్మాయి లా ఏడవకు అని అంటారు. ఈ మాటలు విన్న ప్రతి సారి నాకు బాధ వేస్తుంది. ఇవన్నీ పోవాలి. ఆడ, మగ సమానం అనే భావన కలిగేలా ప్రత్యేక పాఠ్యాంశాలు తీసుకొస్తాం. పిల్లల్లో నైతిక విలువలు పెంచడం కోసం నైతిక విలువల సలహాదారునిగా చాగంటి కోటేశ్వర రావు గారిని నియమించాం. వారి డైరెక్షన్ లో ప్రత్యేక పాఠాలు రూపొందిస్తాం. లైఫ్ స్కిల్స్, సివిక్ అవేర్నెస్, ఆటలు, పాటలు నేర్పించాలని నిర్ణయం తీసుకున్నాం.

### మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

విద్యార్థులు చదువుతో పాటు అన్ని విషయాల్లో నంబర్ 1 గా ఉండాలి అనేది మన లక్ష్యం. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడానికి డిజిటల్ ల్యాబ్స్ ఏర్పాటు చెయ్యబోతున్నాం. స్టూడెంట్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టిపెట్టాం. అన్ని స్కూల్స్ లో టేబుల్స్ , లీక్ ప్రూఫ్ క్లాస్ రూమ్స్, త్రాగునీరు, మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాం. గత ప్రభుత్వం లా అర్ధరాత్రి ఆత్మలతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోము. విద్యాశాఖలో ఏ నిర్ణయం తీసుకున్నా.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంఘాలతో చర్చించి మాత్రమే తీసుకుం టున్నాం. డ్రగ్స్, గంజాయి కి ఎడిక్ట్ అవ్వడం వలన ఒక తరం నాశనం అయ్యే ప్రమాదం ఉంది. అందుకే డ్రగ్స్ పై యుద్ధం చేస్తున్నాం. ఇందుకోసం క్యాబినెట్ సబ్ కమిటీ, టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. ప్రైవేట్ స్కూల్స్ టీచర్ల కంటే ప్రభుత్వ పాఠశాలల టీచర్లు బాగా పాఠాలు చెబుతారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావడం నా బాధ్యత. సిఎం ఆదేశాల మేరకు రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తాం, ప్రభుత్వ పాఠశాలలను 4స్టార్ రేటింగ్ కు తీసుకురావాలన్న సిఎం ఆదేశాలను పాటిస్తాం. మిషన్ మోడ్ లో కార్యక్రమం చేపడుతున్నాం. ఇందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం అవసరం. విద్యార్థులు, తల్లితండ్రులు, టీచర్లే నా బ్రాండ్ అంబాసిడర్లు. దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛందసంస్థలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అంతా కలిసి పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరించాల్సిందిగా మంత్రి నారా లోకేష్ కోరారు.

# పాఠశాలల స్థలాలు కబ్జాకు పాల్పడే వారిపై గూండా యాక్ట్ కింద కేసులు

ప్రజాభూమిప్రతినిధి,కడప:

పాఠశాలలు, ప్రభుత్వ ఆస్తుల కబ్జాకు పాల్పడే వ్యక్తులపై గూండా యాక్ట్ కింద కేసులు పెడతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. కడప జిల్లాలో పాఠశాలల ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు సరైన చదువు ఇవ్వకపోతే సమాజం అభివృద్ధి చెందదన్నారు. పాఠశాలలు, విద్యార్థుల సమస్యల పరిష్కారం పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ప్రభుత్వం వద్ద నిధులు లేకున్నా మనస్సు పెద్దదని, తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి దారులు వెతుకుతున్నామని చెప్పారు. శనివారం కడప నగరంలోని మద్రాస్ రోడ్డులోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి సమావేశం అయ్యారు. పాఠశాలలోని వంటశాల నవీకరణకు నిధుల కొరత ఉందన్న విషయం జిల్లా కలెక్టర్ ద్వారా తెలుసుకుని, అందుకు అయ్యే ఖర్చు మొత్తం పవన్ కళ్యాణ్ తన సొంత ట్రస్ట్ నుంచి అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ "విద్యార్థుల భవిష్యత్తును ముం దుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 44 వేల పాఠశాలల్లో కోటి మంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి నేను కడప ఎంచుకోవడానికి కారణం - రాష్ట్రంలోనే అత్యధిక గ్రంథాలయాలతో వెలసిల్లిన ప్రాంతం ఇది. కడప చదువుల గడ్డ. అన్నమయ్య, వేమన, మొల్ల, పుట్టపర్తి నారాయణాచార్యులు, కేవీరెడ్డి, తరిమెల నాగిరెడ్డి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి మహనీయులు పుట్టిన నేల. రాయలసీమ అంటే వెనుకబాటు కాదు. అవకాశాలను ముందుండి నడిపించే ప్రాంతం. ఈ ప్రాంతానికి పూర్వ వైభవం తెస్తాం. ప్రభుత్వ పాఠశాలలు బలపడాలని నేను కోరుకుంటాను. ప్రభుత్వ పాఠశాలు కార్పోరేట్ స్కూల్స్ తో సమంగా అభివృద్ధి చెందాలి. అందుకు కేంద్రం స్కీములు, నిధులు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుంటే కార్పోరేట్ స్కూల్స్ కి ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను ముందుకు తీసుకువెళ్లవచ్చు. కేంద్ర ప్రభుత్వ నిర్దేశకత్వంలో 21వ శతాబ్దానికి భావి భారత పౌరులను అందించేలా ముందుకు వెళ్లాలి. మీ బిడ్డల భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. తల్లిదండ్రులు సమస్యలు మా దృష్టికి తీసుకువస్తే వాటిని తీర్చే బాధ్యత మేము స్వీకరిస్తాము. నా తల్లిదండ్రులు నాకు విలువలు నేర్పారుమాదక ద్రవ్యాల వ్యాప్తి విద్యార్థుల భద్రత పై ప్రభావం చూపుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మాదక ద్రవ్యాల వ్యాప్తి భారీగా పెరిగిపోయింది. సోషల్ మీడియా విస్తృతి కూడా విద్యార్థులపై ప్రభావం చూపుతోంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం బలంగా పని చేస్తుంది. పిల్లలు సోషల్ మీడియా తక్కువగా వాడేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనా ఉంది. స్మార్ట్ ఫోన్ ను చదువు కోసం, అభివృద్ధి చెందడం కోసం వాడుతున్నారా లేక చెడు మార్గాల వైపు వెళ్లేందుకు వాడుతున్నారా అనేది గమనిస్తుండాలి. దీంతో పాటు ఆడబిడ్డల భద్రత కూడా కీలకం. కర్నూలు జిల్లాలో స్కూలుకు వెళ్లి సుగాలి ప్రీతి అనే విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో చనిపోయింది. చనిపోయి ఏళ్లు గడుస్తున్నా దోషులకు శిక్ష పడలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక సుగాలి ప్రతి కేసు విచారణ వేగవంతం చేశాం. ఆడ బిడ్డల భద్రత కూటమి ప్రభుత్వం తీసుకుం టుంది. అలాగే ప్రతి స్కూల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుపై కూడా ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తున్నారు. సమస్యలు రాకుండా ఉండాలి అంటే తమ బిడ్డలు, పరిసర ప్రాంతాల్లో పరిస్థితుల పట్ల తల్లిదండ్రుల అప్రమత్తత కూడా అవసరం. తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణంగానే పిల్లలు పెరుగుతారు. మీ బిడ్డలకు యోగి వేమన సంస్కారం నేర్పాలి. నా తల్లిదండ్రులు చదువుకున్నది తక్కువే అయినా నాకు విలువలు నేర్పారు. టీచర్లకు అత్యధిక వేతనం ఇచ్చే రోజు రావాలి విద్యార్థులు బాగా చదువుకోవాలి అంటే మంచి దేహధారుడ్యంతో కూడిన ఆరోగ్యం ఉండాలి. విద్యార్థులకు సరైన పోషకాలు అందేందుకు ఏం చేయాలనే అంశంపై అధ్యయనం చేస్తాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే విధంగా కేబినెట్ లో చర్చిస్తాము. దేశం బాగుండాలి అంటే మనం పెట్టుబడి పెట్టాల్సింది కాంట్రాక్టర్ల మీద కాదు. అధ్యాపకులు మంచి విలువలు ఉన్న బోధన చేస్తే దేశం బలంగా ఉంటుంది. నా టీచర్ చెప్పిన పాఠాల వల్లే నాకు దేశానికి సేవ చేయాలన్న ఆసక్తి పెరిగింది. దేశంలో అత్యధిక వేతనం టీచర్లకు వచ్చే రోజు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటాను. ఆ దిశగా ప్రయత్నం చేస్తాను. టీచర్లకు కూడా పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అవసరం. తరగతి గదుల్లో పాఠాలు చెప్పడం ద్వారా వారు అలసిపోతుంటారు. టీచర్లే నిజమైన హీరోలునా హీరోలు నా టీచర్లు. హీరోలు సినిమాల్లో మాత్రమే ఉండరు. నిజమైన హీరోలు మన కళ్ల ముందే ఉంటారు. జాతీయ స్థాయిలో కడప మున్సిపల్ స్కూల్ విద్యార్థినికి బ్రాంజ్ మెడల్ గెలిచే స్థాయికి తీసుకువెళ్లిన టీచర్ నిజమైన హీరో. సింహం గడ్డం గీసుకుంటుంది నేను గీసుకోను అని డైలాగులు సినిమాల్లో చెబితే వెనుక రీ రికార్డింగులు వస్తాయని. హీరో నడిచినా దానికి రీరికార్డింగ్ ఉంటుందని. కానీ వనజీవిరామయ్య ,దశరథ్ మాంజీ లాంటి వారు నడుస్తుంటే రీ రికార్డింగులు ఉండవు. కార్గిల్ లో చనిపోయిన యుద్ధవీరులకు, టీచర్లకు రీరికార్డింగులు ఉండవు. ఆ సైనికులు, టీచర్లే నిజమైన హీరోలు. వారిని గౌరవించాలి. మనం హీరోలను చూసుకోవాల్సింది సినిమాల్లో నటించే వారిలో కాదు టీచర్లలో హీరోలను చూసుకోవాలి. కూటమి ప్రభుత్వంలో పులివెందుల తాగునీటి ప్రాజెక్టుకు రూ. 45 కోట్లు ఇచ్చాం. తాగు నీటి కోసం ఎక్కడా ఇబ్బంది రాకూడదన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం. నీటి సమస్య తీర్చి కడప ప్రజలను ఆదుకుంటామని మాటిస్తున్నాను. తాగునీటి సమస్య తీర్చి మౌలిక సదుపాయాల పరిష్కారంపై దృష్టి సారిస్తాము. ప్రజా సమస్యల పరిష్కారంపై ఈ ప్రభుత్వం బలంగా పని చేయడానికి సిద్ధంగా ఉంది. పాఠశాలల విలీనం సమస్యల పరిష్కారం దిశగా ఆలోచనకడప మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ వంటశాల నవీకరణకు నిధుల అవసరం ఉందన్న విషయాన్ని కలెక్టర్ గారు నా దృష్టికి తీసుకువచ్చారు. అందుకు ఎంత ఖర్చు అయితే అంత నా సొంత ట్రస్ట్ నుంచి నిధులు ఏర్పాటు చేస్తాను. ప్రతిభాపాటవాలు చూపిన విద్యార్థులు, అధ్యాపకులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించేందుకు నిధులు అవసరం అయితే సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు.

అక్టోబర్,




ప్రజాభూమి

ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా


# కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎంపీ మహేష్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు

నూజివీడులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 8 కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన జాబితాలో నూజివీడుకు స్థానం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర క్యాబినెట్ నిర్ణయంతో జిల్లా విద్యార్థులకు విద్యావకాశాలు అందుబాటులోకి రానున్నాయని ఎంపీ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఒకే సిలబస్ ఉండాలన్న ఉద్దేశంతో కేంద్రీయ విద్యాలయాలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, ఆరు నుంచి పదో తరగతి వరకు, ఒక్కో తరగతికి 50 మంది చొప్పున 250 మందికి చదువుకునే అవకాశం లభిస్తుందని ఎంపీ తెలిపారు. తన విజ్ఞప్తిని మన్నించి కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ఎంపీ స్పష్టం చేశారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా ప్రమాణాల మెరుగుకుప్రభుత్వం కృషి

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి పి.దాత్రి రెడ్డి.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ప్రభుత్వ పాఠశాలను మరింత అభివృద్ధి చేయడానికి, కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్, ఇన్చార్జి ఐటీడీఏ పిఓ పి .దాత్రి రెడ్డి తెలిపారు. మండలంలోని తెల్లం వారి గూడెం తోపాటు మండలంలో వివిధ పాఠశాలల్లో శనివారం జరిగిన మెగా పేరెంట్ ,టీచర్స్ సమావేశాలకు జేసీ ధాత్రిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యాన్ని కలిగిన ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యా బోధనలు చేస్తున్నారని తెలిపారు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పేరుతో తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల విద్యా బోధనలపై తరచూ పర్యవేక్షణ చేస్తూ సమావేశం నిర్వహించుకోవాలని కోరారు. అనంతరం పాఠశాలలో విద్యాబోధన, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలలో మౌలిక సదుపాయాలు గురించి జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దారు చలపతిరావు, ఎంపీడీవో కె.జ్యోతి, ఎంఈఓ లు టి.బాబురావు, సిహెచ్. నరేంద్ర రాయ్,పాఠశాల విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మీ సమస్యలు ఉంటే నా దృష్టి తీసుకురండి

## జిల్లా జాయింట్ కలెక్టర్ పి.దాత్రి రెడ్డి



ప్రజా భూమి, జీలుగుమిల్లి

రోడ్డు విస్తరణలో భాగంగా మీ సమస్యలు ఉంటే జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వస్తే సమస్య పరిష్కరిస్తానని దాత్రి రెడ్డి అన్నారు. జీలుగుమిల్లి ఎంపీడీవోకార్యాలయంలో తాటి యాకులగూడెం నుంచి పోలవరం వరకు నూతన జాతీయ రహదారి (365 బి బి ) విస్తరణలో భాగంగా రెండో విడత గ్రామ సభ లో పాల్గొని భూసేకరణ రికార్డులనుపరిశీలన చేశారు. హాజరైన భూమిని కోల్పోతున్న పలువురు ఆమె దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమానికి జీలుగుమిల్లి మండలంలోని బాధితులు హాజరయ్యారు.

# తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం

## పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు కింగ్ వరకు ఎర్రవనాయుడు ప్రైమరీ స్కూల్ పిఠాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మంత్రివర్యులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆరోగ్యంలో మెగా పేరెంట్స్ మీటింగ్ పెట్టాలని కొత్త గవర్నమెంట్ లో కొత్త ఆలోచన తీసుకొచ్చిన నారా లోకేష్ యావత్ రాష్ట్రమంతా శనివారం మెగా పేరెంట్స్ మీటింగ్ అంగరంగ వైభవంగా జరిగినది. మెగా పేరెంట్స్ ముఖ్య ఉద్దేశం ఏంటంటే స్కూలుకు సంబంధించి పిల్లలు ఎలా చదువుతున్నారు ఏం చేస్తున్నారు వాళ్ళ భవిష్యత్తు యొక్క కార్యాచరణ ఏంటి ఆ కార్యక్రమానికి తల్లిదండ్రుల ఆహ్వానిస్తే తల్లిదండ్రులు ఎదురుగుండా పిల్లలు ఎలా చదువుతున్నారు అని తెలుసుకోవడం కోసం ఈ మంచి కార్యక్రమం చేపట్టింది ప్రభుత్వం అన్నారు పాఠశాల హెచ్ఎం రామకృష్ణ కొండేపూ డి శంకరా ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే చదువు అనేది అన్నిటికంటే పెద్ద ఆస్తి పిల్లల బాగా చదువుకునేలాగా టీచర్లు మరియు తల్లిదండ్రులు కూడా సహకరించాలి అందుకోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలో మొదటిసారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఆహ్వానించబడిన పిఠాపురం రాజా వంశస్థుల వారసులైన రాజా రత్నకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి తండ్రి పేదల విద్యాభివృద్ధి కోసం అనేక పాఠశాలలు,కళాశాలలు నిర్మించారని వారి వంశ వారసులందరు కూడా దానధర్మాలకి వాళ్ళ ఆస్తిపాస్తుల ను వెచ్చించారని ప్రజలకు క్షేమం కోసం నిధులు వెచ్చించారు అని తెలియజేశారు. డ్రగ్స్ వల్ల యువత ఏ విధంగా నాశనమవుతున్నారో, జనవిజ్ఞాన సమితి కార్యదర్శి శ్రీ సూర్యన్నాయణ వివరించారు.ఈ కార్యక్రమములో వార్డ్ కౌన్సిలర్ రాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మన ఇంట్లో ఏదైతే పండగ వాతావరణం చేసుకుంటామో అదే వాతావరణం మనం చదువుకున్న స్కూల్లోనూ కూడా వాతావరణ తీసుకురావాలని సాంప్రదాయం ఉండాలని మా గుడి తోరణాలతో అరటిపండు అరిటాకులతో రంగురంగు ముగ్గులుతో జరుపుకోవాలని అన్నారు.

ఎస్ఎంసి వైస్ చైర్పర్సన్ శ్రీ డి సూర్యభవాని యాంకర్ గా వ్యవహరించారు అనంతరము రంగోలి పోటీ మరియు టగ్ అఫ్ఫుర్ పోటీల్లో విజేతగా నిలిచిన పేరెంట్స్ కి హెచ్ఎం చేతుల మీదుగా కమిటీ చైర్మన్ చేతుల మీదుగా బహుమతి ప్రధాని చేయడం జరిగింది . ఈ పాఠశాల కు స్కూల్ బెల్ ఇచ్చిన శ్రీ దివ్వెల వెంకయ్య తెనాలి వారికి సభ కృతజ్ఞతలు తెలిపింది. వారు విద్యార్థులకు పెన్స్ బహూకరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి వందన సమర్పణ శ్రీ రాగం పాదాలు చెబుతూ "విద్యార్థులు ప్రగతి కోసం పాఠశాల సమస్యల పరిష్కారం కోసం బడివైపు ఒక అడుగు" వేసిన విద్యార్థుల పేరెంట్స్ కి పూర్వ విద్యార్థులకు స్థానిక పెద్దలకు పాల్గొన్న తల్లిదండ్రులకు, పుర ప్రముఖులకు అభినందనలు తెలియజేశారు. విందు తో కార్యక్రమం ముగిసింది.






# వీర జవానుల కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యత

## పతాక నిధికి విరాళాలు అందించేందుకు ముందుకు రావాలి..

## జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



దేశ రక్షణ కోరకు ప్రాణాలను అర్పించిన వీర సైనికల కుటుంబాలను ఆదుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సాయుధ దళాల పతాక నిధికి విరివిగా విరాళాలు అందించేందుకు ముందుకురావాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ పిలుపునిచ్చారు. సాయుధ దళాల పతాక దినోత్స వాన్ని (ఫ్లాగ్ డే ) పురస్కరించుకుని శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తన కుమారునితో కలిసి సాయుధ దళాల పతాక నిధికి విరాళం అందించి జిల్లా సైనిక సంక్షేమ అధికారి నుండి పతాకాన్ని అందుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైనిక సేవలు లేనిదే దేశ రక్షణకు మనుగడ లేదన్నారు. కుటుంబాలకు దూరమై దేశ సరిహద్దులలో జీవితాన్ని కొనసాగిస్తు అహర్నిశలు రేయింబవళ్ళు కంటికి రెప్పల కాపల కాస్తూ ముష్కర్లు దేశ సరిహద్దులలోకి చొరబడకుండా సేవలు అందిస్తున్న జవానులకు ప్రతి ఒక్కరూ వందనాలు అర్పించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ గౌరవాన్ని కాపాడేందుకు సరిహద్దుల్లో ధైర్యంగా పోరాడి వీరమరణం పొందిన సైనికులకు నివాళులర్పించి వారి కుటుంబాలకు అండగా నిలిచే సంకల్పంతో 1949 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 7వ తేదిన సాయిధ దళాల పతాక దినోత్సవాన్ని పాటిస్తున్నామన్నారు. భారత సైనికులు మొక్కవోని దీక్షతో చూపుతున్న దేశభక్తి సాహసం త్యాగాల పట్ల దేశం గర్విస్తుందన్నారు. దేశ రక్షణకై పోరాడి ఆసువులుబాసిన సైనికుల కుటుంబ సభ్యులకు సాయుధ దళాల పతాక దినోత్సవసందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్తాన్ చైనాలతో జరిగిన యుద్ధం, కార్గిల్ పోరాటం ముంబై తాజ్ హెూటల్ పై దాడి వంటి సంఘటనలతో పాటు ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన ప్పుడు భారత జవానుల ధైర్యసహసాలు తెగువకు జాతి యావత్తు గర్విస్తుందన్నారు. ఆయా సమయాలలో ఎంతో మంది జవానులు వీరమరణం పొందరన్నారు. మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటే అందుకు కారణం మన సైనికుల రక్షణే కారణమన్నారు. దేశ రక్షణలో పాటు పాడుతున్న ప్రతి సైనికునికి మనం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. వారి రుణం తీర్చుకునే అవకాశం పతాక దినోత్సవం కల్పించిందన్నారు. వీర మరణం పొందిన సైనికుల తల్లిదండ్రులు, వితంతువులు అయిన భార్య పిల్లలకు మనకు తోచిన రీతిలో స్పందించి జిల్లా ప్రజలు వ్యాపార వేత్తలు పారిశ్రామిక వేత్తలు విద్యాసంస్థలు విరివిగా విరాళాలు అందించడం ద్వారా కొంత మేరకు లోటు తీర్చగలిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పతాక నిధికి విరాళలు అందించేందుకు ముందుకు రావాలని లక్ష్మీశ పిలుపు నిచ్చారు.

జిల్లా సైనిక సంక్షేమ అధికార సర్జస్ లెఫ్టనెంట్ కమాండర్ కె. కళ్యాణ వీణ మాట్లాడుతూ యుద్ధ సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు, వికలాంగులైన వారి సంరక్షణకు సామాజంలో ప్రతి ఒక్కరూ ఇతోదిక సహాయం అందిస్తే గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు అండగా ఉన్నట్లవుతుందన్నారు. గుండె జబ్బులు క్యాన్సర్ జాయింట్ రీప్లే స్మెంట్ వంటి తీవ్రమైన వ్యాధులతో బాదపడుతూ అధికంగా చికిత్స చేయించుకోలేని మాజీ సైనికులకు ఈ విరాళం ద్వారా సహాయం అందించే అవకాశం ఉందన్నారు. పతాక నిధికి అందించే విరాళా లలకు 80(G) (5) (VI) of Income Tax Act 1961 ద్వారా ఆదాయ పన్ను రాయితీ లభిస్తుందని, స్వచ్ఛందంగా విరాళాలు అందించేందుకు ముందుకు వచ్చేవారు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎన్టీఆర్ జిల్లా అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఖాతా 62067742138 ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్బిఐఎన్ 0020899 ద్వారా నేరుగా తమ విరాళాలు అందించవచ్చునని లెఫ్టనెంట్ కమాండం కె కళ్యాణ వీణ తెలిపారు.

కార్యక్రమంలో మాజీ సైనికులు, సైనిక సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్దార్ధ మహిళ కళాశాల, సిద్ధార్ధ ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని, విధ్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడ ప్రాంగణాలను అభివృద్ధి పరచండి - కేసినేని శివనాథ్

## తూర్పు నియోజకవర్గ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించండి- గద్దె రామ్మోహన్ రావు

## ప్రజల క్షేమానికి, నగరాభివృద్ధికి విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుంది- ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:




క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా నగరంలో క్రీడా ప్రాంగణాలు అభివృద్ధి పరిచి, క్రీడాకారులకు మంచి అవకాశం కల్పించాలని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. తూర్పు నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలపై పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ , తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మరియు శాఖదిపతులతో శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నగరంలో క్రీడా ప్రాంగణ లను అభివృద్ధి పరచాలని, ప్రతి నియోజకవర్గంలో కనీసం రెండు ఫుట్ కోర్టులను ఏర్పాటు చేయాలని నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము తప్పకుండా సహకరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు ఆ నియోజకవర్గంలో గల కొండ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కృష్ణలంక కరకట్ట, వీధి వ్యాపారస్తుల సమస్యలను తెలిపారు.ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్రజల క్షేమానికి, అభివృద్ధి కార్యక్రమాలకు విజయవాడ నగరపాలక సంస్థ ఎప్పుడూ తోడు ఉంటుందని, ఎంపి కేసినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు తెలిపిన సమస్యలను అధికారులు వెంటనే స్పందించి, తాగు చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, చీఫ్ సిటీ ప్లానర్ జీ వి జి ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజనా, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్స్ పి సత్యనారాయణ, పి సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మన్యం గాంధీ కి " సేవారత్న - సంఘమిత్ర" లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు

## గత 39 సంవత్సరాల నుండి ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులకోసం చేసిన విశేష కృషి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు.

## లిలిలి గిరిజన ప్రాంత ప్రజల అభ్యున్నతికి పాటుపడిన గాంధీ బాబు.

ప్రజాభూమి, వి.ఆర్.పురం



శనివారం విజయవాడ ఆంధ్రప్రదేశ్ నందు అంతర్జాతీయ సామాజిక వేత్తల దినోత్సవాన్ని పురస్కరించుకొని, సోషియో కల్చరల్ అసోసియేషన్ వారు జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నుండి మన్యం గాంది పేరుగాంచిన వి గాందిబాబు, వ్యవసాయక మరియు సాంఘీక అభివృద్ధి సంస్థ అధినేత ని " సేవారత్న - సంఘమిత్ర" లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుతో, కేశినేని చిన్ని, పార్లమెంట్ సభ్యులు, సోషియో కల్చరల్ అసోసియేషన్ వారు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాట్లాడుతూ సంగ మిత్ర జాతీయ ప్రతిష్టాత్మక అవార్డు - 2024ను మానవతా పని పట్ల అత్యుత్తమ నిబద్ధత, సమాజాన్ని శక్తివంతం చేయడానికి ఉదాత్తమైన పనుల ద్వారా నిస్వార్థ ప్రయత్నాలకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేయడం జరుతుంది అని, గాంది బాబు గత 39 సంవత్సరాల నుండి ఏజెన్సీ ప్రాంత ఆదివాసి గిరిజనులకోసం చేసిన విశేష కృషి మరువలేనిదనీ అన్నారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నాయకులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల అభ్యున్నతి కోసం అనేక రకాలుగా ఆయన పాటుపడ్డారని, ఈ ప్రాంతంలోని ప్రజల జీవన విధానం మెరుగుపరిచేందుకు, విద్య వైద్యం అందరికీ అందే విధంగా చేయడం, అలాగే వ్యవసాయ రంగంలో అభివృద్ధికి తోడ్పడటం, విపత్తుల కాలంలో ప్రజలను ఆదుకోవడం, తదితర అనేక మంచి పనులను గాంధీ బాబు చేసిన దానికి ఆయనకు ఈ లైఫ్ టైం అచీవ్మెంట్ దక్కిందని, ఆయనకు మా హృదయపూర్వక ధన్యవాదాలు అని పలువురు మండల నాయకులు ఆయనను అభినందించారు.

# ఘనంగా విఆర్ పురంలో సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి



ప్రజాభూమి, వి.ఆర్.పురం

శనివారం మండల ప్రజలు సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలు ఎక్కువ జామున శబరి గోదావరి సంఘము తీరంలో పవిత్ర స్నానాలు ఆచరించి సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి కి కావలసినవి అన్ని సిద్ధం చేసుకుని, రేఖపల్లిలోని కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహం వద్ద, వడ్డీగూడెం గ్రామంలోని సతి పార్వతి రుద్ర కోటేశ్వర స్వామి శివాలయం ప్రాంగణంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించుకొని పండుగను వైభవంగా జరుపుకున్నారు. వట్టిగూడెం గ్రామంలోని శివాలయం వద్ద ఇటీవల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాన్ని దొంగలు అపరించుకు పోవడంతో అదే స్థానంలో కొత్త విగ్రహాన్ని ఈ పర్వదినం సందర్భంగా భక్తుల హర్షధ్వానాలతో వేద పండితుల మంత్రోచ్చారణలతో విగ్రహాన్ని సాంప్రదాయ బద్ధంగా ప్రతిష్టించారు. అనంతరం విగ్రహానికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి దీపావళి పండుగ తర్వాత జరిగే ఉత్సవం. దీనినే సుబ్బరాయషష్ఠి అని, స్కందషష్ఠి అని కూడా అంటారు. సుబ్రహ్మణ్యేశ్వరుడు జన్మించిన రోజును ఈ పండుగగా జరుపుకుంటాము. ఈనాడు ఉదయాన్నే స్నానం చేయటం, ఏ ఆహారం తీసుకోకుండా తడి బట్టలతో సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి వెళ్ళి పువ్వులు, పండ్లు, పడగల రూపాలలాంటివి అక్కడ అర్పిస్తుంటారు. ఇదంతా నాగపూజకు సంబంధించినదే. పురాణాలలో సుబ్రహ్మణ్యస్వామి వివాహితుడుగా కనిపిస్తాడు, వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణాలను అందుకే ఈ షష్ఠినాడు చేయటం కనిపిస్తుంది. "సుబ్బరాయుడి పెళ్లి చూచి వద్దాం రండి" అన్న పాట పిల్లలు ఈ సందర్భంగానే పాడేవారు. సుబ్రహ్మణ్య ప్రతిష్ఠ చేసిన వారికి సంతానం కలుగుతుందనే నమ్మకం ప్రజల్లో ప్రచారంలో ఉంది. ఉపవాసం ఉండి సర్ప మంత్రాన్ని ఈ రోజున దీక్షగా చేస్తే మళ్ళీ సంవత్సరం వరకూ గొప్ప శక్తితో అది పనిచేస్తూ ఉంటుందని కూడా ఓ నమ్మకం ఉంది.

# యాజమాన్యం ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం ఉధృతం

## సిఐటియు జిల్లా అధ్యక్షుడు శేషు బాబ్జి..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు ఆందోళన 22 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ జిల్లా అధ్యక్షులు దువ్వా శేషుబాబ్జి ఈ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు 22 రోజులుగా పోరాడుతున్న ప్రజాప్రతినిధులు గానీ,అధికారులనుంచి గానీ ఎటువంటి హామీ ఇవ్వలేదని అన్నారు .ప్రభుత్వం ఆర్భాటంగా చెప్పుకుంటున్నా కొత్త పరిశ్రమలు తీసుకొస్తున్నామని చెప్పి ఉన్న పరిశ్రమలు మూసివేయడం తగదన్నారు .తక్షణమే 409 మంది కార్మికుల ఉపాధి దృష్టిలో ఉంచుకొని ఫ్యాక్టరీ తెరిపించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు రాష్ట్రంలో సాంసంగ్ కార్మికులు పోరాటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నేరుగా వచ్చి వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు.అదే విధంగా కార్మికులు పోరాడి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. సాంసంగ్ కార్మికులు సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు,కార్మికులు అనిశెట్టి వీరబాబు,సిహెచ్ .గోవిందు, ధర్మాజీ, ఆది,రామదుర్గ,ఎస్ .జయలక్ష్మి, నాగలక్ష్మి, జి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


## భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం
### శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



విద్యార్థిని విద్యార్థులను తీర్చి దిద్దటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో గల స్కూల్ నందు పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన, నాణ్యమైన విద్య అందించేందుకు సలహాలు సూచనల కోసం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో హై స్కూల్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుపాల్గొన్నారు. ఆట స్థలాలను ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము , మండల విద్యాశాఖ అధికారి సురేష్ ,పిన్నమనేని మధు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి మండలంలో అంగరంగ వైభవంగా షష్టి ఉత్సవాలు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన షష్టి పురస్కరించుకొని పుట్లో పాలు పోసుకోవడానికి ఎక్కడికి అక్కడ బారులు తీరారు. ములకలపల్లి గ్రామంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి షష్టి అనంతరం కళ్యాణం నిర్వహింప చేశారు. ఇక్కడ షష్టి ఉత్సవాలు ముస్లింలు హిందువులు సంయుక్తంగా నిర్వహించడం ఆనువాయితి. 50 సంవత్సరాల క్రితం ముస్లింలు లకు కలలో స్వప్నంగా స్వామి వారి దర్శించి గుడిని ఏర్పాటు గుడిని ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో తక్షణం తన ఇంటి వద్ద గుడి నిర్మాణం చేపట్టి పూజ కార్యక్రమాలు పూర్వం నుండి నిరంత చేశారు . మసీదు కానుకొని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఉండటం విశేషం. వారం రోజులు పడి జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకు సంయుక్తంగా నిర్వహించడం విశేషం. పలు గ్రామాలలో షష్టి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సుబ్రహ్మణ్యేశ్వర షష్టి శుభ సందర్భంగా దర్భగూడెం గ్రామంలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో రాత్రి స్వామివారి కళ్యాణం మరియు ఉదయం విశేష పూజలు అభిషేకాలు తదితర కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త రేపాక గంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో పృథ్వీ శ్రీ చక్ర పూజ.

ప్రజా భూమి భీమవరం



పృథ్వీ శ్రీచక్ర పంచాయతన పూజ. హైదరాబాద్ , గుడిమల్కాపూర్ , ఎస్ బి ఐ కాలనీలో ఉన్న "నవ గోపికా సంఘం" కు చెందిన కె. సుజాత, యు. నాగమణి తదితరులు ఆధ్వర్యములో డిసెంబర్ 8 వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల నుండి ప్రశస్థమైన దేవాలయం అయినటువంటి భీమవరం శ్రీ మావుళ్ళమ్మ ఆలయములో "పృథ్వీ శ్రీ చక్రము" వేసి, శ్రీ చక్రార్చన పూజ చేయాలని సంకల్పించడం జరిగిందనిఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లిఖార్జున శర్మ శనివారం తెలిపారు. శ్రీ దేవి ఖడ్గమాల, ఆ తదుపరి శ్రీ లలిత సహస్ర నామ పారాయణం జరుగుతుంది అని దేవస్థానం ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ తెలిపారు. కావున భక్తులందరు కూడా దీనిని ఒక దీక్షగా భావించి ఈ కార్యక్రమం లో పాల్గొని ఆలయం లో కార్యక్రమాలు దిగ్విజయంగా జరగాలని కోరుకుని ఆ అమ్మవారి ఆశీస్సులు పొందాలని .దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ బుద్ద మహాలక్ష్మి నగేష్ కోరారు..

## తోలేరు లో శ్రీ సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా భారీ అన్న సామరాధన.

ప్రజాభూమి వీరవాసరం



వీరవాసరం మండలం తోలేరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ వద్ద శనివారం శ్రీ సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా భారీ అను సమారాధన నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాసరావు, జడ్పీటీసీ మాజీ సభ్యులు పోలిశెట్టి సత్యనారాయణ, వైసిపి నాయకురాలు గూడూరు ఉమా బాల ప్రారంభించారు. సుమారు 20వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ జవాబులు సత్యనారాయణ, రైస్ మిల్లర్ మల్ల రాంబాబు, ప్రభువు సామాజికవేత్త చెరుకువాడ రంగసాయి . తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మండల అధికార ప్రతినిధిలుఎన్నిక.

ప్రజాభూమి, టి. నరసాపురం.





మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో టి .నరసాపురం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నేత పోలవరం నియోజకవర్గ పరిశీలకులు విస్సంపల్లి సిద్దు మాదిగ మాట్లాడుతూ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పి రాష్ట్ర నాయకులు బయ్యారపు రాజేశ్వరావు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పెరెల్లి ఎలీషా మాదిగ ఆధ్వర్యంలో టీ నర్సాపురం మండలం మక్కినవారిగూడెం గ్రామానికి చెందిన ముదగల్ల ముత్తయ్య మాదిగ ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా నియమించడం జరిగింది టి నరసాపురం గ్రామానికి చెందిన నార్లపాటి ప్రసాద్ మాదిగను ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధిగా నియమించడం జరిగింది అని ఎమ్మార్పీఎస్ అండ్ ఎం ఎస్ పి రాష్ట్ర నేత విస్సంపల్లి సిద్దు మాదిగ పాత్రికేయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడె ఎమ్మెస్ పి పట్టణ అధ్యక్షులు బొడ్డపాటి పండు మాదిగ ఎం ఎస్ పి జంగారెడ్డిగూడెం మండల నాయకులు తుట్టి ఈశ్వరరావు ,దొర, చెప్పుల ఏసు ,పేరయ్య, నార్లపాటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన మెగా పేరెంట్స్ డే వారోత్సవాలు

ప్రజాభూమి, టి. నరసాపురం.



టీ నర్సాపురం పంచాయతీలోని గండిగూడెం గ్రామంలో గల ఎంపీయుపీ స్కూల్ నందు ఘనంగా జరిగిన మెగా పేరెంట్స్ డే వారోత్సవాలు దీనిలో భాగంగా ఎడ్యుకేట్, ఎంగేజ్, ఏంపవర్ విద్యార్థుల అభ్యస సామర్థ్యాలు, సమస్యలు, ప్రవర్తన, క్రీడా కళలపై చర్చపై దాతలు, పూర్వ విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయాలని గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంలో గండిగూడెం జనసేన యువ నాయకులు కొరివి శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు క్రీడలు కూడా విద్యలో ఒక భాగమేనని క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని మరింతగా పెంపొందించే విదంగా ఉపయోగపడ్తాయని 3500 రూ.విలువ చేసే గల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కిట్ గ్రామ పెద్ద కొరివి శేషరావు అలాగే స్థానిక యువనాయకులు కొరివి శ్రీకాంత్ ఆయన బృందం పాఠశాల యాజమాన్యం మరియు పిల్లలకు అందజేశారు.. అలాగే పాఠశాల అభివృద్ధిలో భాగంగా నేను గాని జనసేన పార్టీ నాయకులు గాని ముందు అడుగులో ఉంటాము అని సభ ముఖంగా విద్యార్థులకు పాఠశాల యాజమాన్యానికి భరోసా కల్పించారు.



## శ్రీదాసాంజనేయ స్వామివారికీ విభూదితో అలంకరణ
### ఈ నెల 13 నుంచి 44వ శ్రీహనుమద్ర్వత సప్తరాత్ర మహోత్సవాలు .

ప్రజాభూమి భీమవరం.

భీమవరం మారుతీ టాకీస్ సెంటర్ లోని శ్రీదాసాంజనేయ స్వామివారికి 15 కేజీల విభూదితో శనివారం ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ ఈవో గొట్టుముక్కల నాగ సీతారామరాజు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ఘంటసాల పవన్ కుమార్ స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి 15 కేజీల విభూదితో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈనెల 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు శ్రీదాసాంజనేయ స్వామి 44వ శ్రీహనుమద్ర్వత సప్తరాత్ర మహోత్సవాలు జరగనున్నాయి. 13న ఉదయం స్వామివారి గ్రామోత్సవాన్ని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రారంభించనున్నారు. ప్రతిరోజు స్వామివారికి 1,116 కొబ్బరికాయలతో ఏకాదశ రుద్రాభిషేకాలు, 1500 అరటిపళ్ళు, లక్ష తమలపాకులతో వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ జరుగను. 21వ తేదీన ఉదయం 11 గంటలకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భక్తులందరూ పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని ఆలయ అర్చకులు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన నందాపురం 70వ షష్టి మహోత్సవాలు.

### సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్న రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.





మండలంలోని నందాపురం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో 70వ షష్టి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర షష్టి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుండి హాజరై స్వామివారిని దర్శించుకొని, పూజలు నిర్వహించారు. ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం మాజీ శాసనసభ్యుడు తెల్లం బాలరాజు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ షష్టి మహోత్సవాలను ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. మహోత్సవాలు సందర్భంగా ప్రతిరోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు, వివిధ సాంగ్స్ ఉచిత కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉత్సవాల ఐదవ రోజు ఈనెల 11వ తేదీ అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. తీర్థ మహోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలలో పలు దుకాణాలను ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ, ప్రసాద వితరణ జరిపించారు. ఈ కార్యక్రమాలను ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు సమ్మంగి మురళీకృష్ణ, తెల్లం వెంకటేష్, తెల్లం లక్ష్మణ్ కుమార్, సమ్మంగి సాయి, నిమ్మ నాగు,బన్నే బుచ్చిరాజు, మౌలాలి, తదితరులు పర్యవేక్షించారు.

## దేశ భవిష్యత్తు రూపుదిద్దుకునేది తరగతి గదుల్లోనే....

### జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.




దేశ భవిష్యత్తు రూపుదిద్దుకునేది తరగతి గదుల్లోనే... అనే పెద్దల మాట నూటికి నూరుపాళ్ళు వాస్తవమని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్ అన్నారు. బుట్టాయగూడెం లోని అరుంధతి పేట ఫౌండేషన్ ప్లస్ స్కూల్ నందు శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా హాజరైన కరాటం సాయి చంద్రమోహన్ మాట్లాడుతూ పాఠశాలలను దేవాలయాల లాగా పవిత్ర స్థలాలుగా భావించి, అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బిడ్డలపై తల్లిదండ్రుల స్వీయ పర్యవేక్షణ ఎంతో అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, బుట్టాయగూడెం జనసేన పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ యేలేటి ఏడుకొండలు, తమిర్సి గంగరాజు,పసలపూడి సుబ్బారావు, ఉందుర్తి ప్రకాష్, జనసేన నాయకులు కరాటం సునీల్, కరాటం సతీష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పాఠశాలతో దృఢమైన బంధం అవసరం
### రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



పాఠశాలతో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు, తల్లితండ్రులకు, గ్రామస్తులకు దృఢమైన బంధం అవసరమని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని పులిరామన్న గూడెం, రాజానగరం,నుతిరామన్నపాలెం, ముప్పినవారిగూడెం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు హాజరయ్యారు. ఆయా సమావేశాలను ఉద్దేశించి బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల మధ్య ఒక దృఢమైన బంధాన్ని ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన కీలకమైన కార్యక్రమమే ఈ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతానికి తీసుకున్న నిర్ణయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం ఒక మైలురాయిలాంటిది అనితెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యాపరంగా, ప్రవర్తనపరంగా ఏ స్థాయిలో ఉన్నారు మరియు సమాజం పట్ల అవగాహన,తదితర అంశాల పట్ల ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తెలుసుకోవడంతో పాటు అర్థం చేసుకోవడానికి తోడ్పడుతుందనిఅన్నారు. సమాజ భాగస్వామ్యం ఉన్నప్పుడే ఏ రంగంమైనా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రినారా లోకేష్ రాష్ట్ర విద్యాభివృద్ధిలో కూడా సమాజం కీలక భాగస్వామ్యం కావాలనేదే వారి ప్రధాన ఆకాంక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు మరియు విద్యా కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి విద్య,క్రమశిక్షణ, బాధ్యత అవసరం

### సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ.
### బుట్టాయిగూడెం హైస్కూల్ ప్లస్ లో పండుగలా జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి విద్య, క్రమశిక్షణ, బాధ్యత ఎంతో అవసరమని బుట్టాయగూడెం సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ అన్నారు. స్థానిక శ్రీ కరాటం కృష్ణమూర్తి పియం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం పండుగ వాతావరణంలో నిర్వహించారు. ముందుగా పాఠశాల సమావేశానికి విచ్చేసిన తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, పేరెంట్స్ మేనేజ్మెంట్ కమిటిలను విద్యార్థులు, ఉపాధ్యాయులు సాదరంగా ఆహ్వానించారు. ఉపాధ్యాయులు తరగతి వారీగా విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించి, విద్యార్థుల హెూలిస్టిక్ ప్రగతి కార్డులను అందజేశారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు రంగోలి పోటీలు, టగ్ ఆఫ్ వార్ పోటీలు ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కళా ప్రదర్శనలు చేశారు. తదుపరి హెచ్ఎం ఇరపా గంగాదేవి పాఠశాల విద్యా ప్రగతిని, ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలు, ఇంకా పాఠశాలకు అవసరమున్న అభివృద్ధి కార్యక్రమాలపై నివేదికను అందించారు. రానున్న పబ్లిక్ పరిక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని, తల్లిదండ్రుల సహకారం అందించాలని కోరారు.

తదుపరి పాఠశాల పేరెంట్స్ మేనేజ్మెంట్ కమిటి చైర్మెన్ కె.మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల బాధ్యతతో పాటు తల్లిదండ్రులు బాధ్యత కూడా ఎంతో ముఖ్యమని చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తు కోసం తరచుగా ఉపాధ్యాయులతో సంప్రదించి, క్రమశిక్షణతో, ఉన్నత విద్యార్థులుగా తీర్చిదిద్దాలని కోరారు. తదుపరి బుట్టాయిగూడెం గ్రామ సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి, సమాజ శ్రేయస్సు కోసం వారి మేధోసంపత్తి అందించాలని, తల్లిదండ్రులు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. తదుపరి పాఠశాల పూర్వ విద్యార్థులు, దాతలు నల్లూరి కృష్ణ మోహన్, కరాటం శ్రీకాంత్, ఎస్ఎ. బాజీ, పరకోటి బ్రహ్మయ్య విద్యార్థులను ఉద్దేశించి పాఠశాలతో వారికిఉన్న అనుబంధాన్ని, ఇక్కడి విద్య ద్వారా వారి జీవితాల్లో పొందిన అభివృద్ధిని తెలియజేసి, విద్యార్థుల్లో స్ఫూర్తినింపారు. వైద్య ఆరోగ్య శాఖకు చెందినవైద్యులు సల్మా సుల్తానా, మోహిత్ చరణ్ సాయి, సి హెచ్ ఓ కోటేశ్వరీ, ఏఎన్ఎం వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపుఏర్పాటుచేసి, వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సూచనలు చేశారు. తల్లిదండ్రులు, ఆహ్వానితులు, ఉపాధ్యాయులచే పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ పాఠశాల విద్యా విషయాలు, క్రమశిక్షణ, సమాజ సంక్షేమం, పాఠశాల అభివృద్ధి తదుపరి కార్యాచరణపై ప్రతిజ్ఞ చేయించారు. పోటిలలో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆహ్వానితులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ మేనేజ్మెంట్ కమిటి పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో భాగముగా సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లత, ఎంపీడీవో కె.జ్యోతి, మండల విద్యాశాఖఅధికారులు టి.బాబురావు, సిహెచ్. నరేంద్ర రాయ్,తదితరులు హాజరయ్యారు.



ప్రజాభూమి
కాకినాడ

## ఘనంగా మండల పాస్టర్ ఫెలోషిప్ ఫ్యామిలీ క్రిస్టమస్ వేడుకలు

ప్రజా భూమి గండేపల్లి.



మండల కేంద్రమైన గండేపల్లి లో పాస్టర్ చాట్ల గాబ్రియల్, బిషప్ చాట్ల సుదర్శన్ శామ్యూల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా మండల పాస్టర్ ఫెలోషిప్ ఫ్యామిలీ క్రిస్ట్ మస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ శామ్యూల్ మాట్లాడుతూ క్రిస్ట్ మస్ సందర్భంగా క్రీస్తు జన్మ ఈ లోకమునకు మార్పు తెచ్చిందని, క్రీస్తు శకం, క్రీస్తుపూర్వమును విడదీసిందని క్రీస్తును నమ్ముకోవడం ద్వారా అనేకమంది ఆశీర్వదించబడాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు వై తిమోతి, యాకోబు, ఎం యజ్రా, ఎం జోసఫ్, కాకినాడ జిల్లా జనరల్ సెక్రెటరీ శీరం ఐజట్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. వై మీకా జాన్ వెస్లీ, ఆర్ రాజు, టి రత్నాకర్, డి విజయ్ కుమార్, ఆర్ సల్మాన్ రాజు, రీజనల్ చైర్మన్ ఎం యోబు, సిహెచ్ నహుం, జి సల్మాన్ రాజు, వై రాంబాబు, ఐ సుదర్శన్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## షష్ఠి మహోత్సవం లో శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి చే ఉచిత సేవ

ప్రజాభూమి గండేపల్లి.



పెదబ్రహ్మదేవం గల శ్రీ శారద రామకృష్ణ సేవా సమితి సభ్యులు సమీప బిక్కవోలు లో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా చంటి పిల్లలకు,మహిళలకు, వృద్ధులకు ఉచితంగా పాలు,బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ మాట్లాడుతూ సమితి ఆధ్వర్యంలో గత 36 సంవత్సరాల నుండి సమితి సభ్యులు పాలు బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో గల ఔత్సాహికులైన భక్తులు, సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థలు లో గల సిబ్బంది,సమితి సభ్యుల సహాయ సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సుమారు 500 లీటర్ల పాలు సేకరించి 3000 మందికి పాలు,బిస్కెట్లు అందజేసినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్,ఆచంట సత్యనారాయణ, నువ్వుల వెంకట్రాజు, తోట వెంకట రమణ, తోటకూర దుర్గా లక్ష్మి,శ్రీనివాస్,తోటకూర శ్రీనివాస్,పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు శివారు జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక దేవి నగరం వీధికి చెందిన చేదులూరి పద్మరాజు (58) శనివారం తెల్లవారుజామున కూలి పని నిమిత్తం సైకిల్ పై వెళుతుండగా తాటిపర్తి పుంత రోడ్డు జంక్షన్ వద్ద కత్తిపూడి నుండి పిఠాపురం వైపు వెళుతున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పద్మరాజును పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడు పద్మరాజుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లింగంపర్తి లో శ్రీ సుబ్రహ్మణ్యర స్వామి షష్టి మహోత్సవం


ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం లింగపర్తి గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవం పురస్కరించుకుని వీరబ్రహ్మేంద్ర బాల భక్త సమాజం నక్క మానిలూ భద్రవరం కోదండరామ బాల భక్త భజన సమాజం ఆకన సూరిబాబు పార్వతి భోగేశ్వర భజన బృందం ఆకుల భద్రరావు ముగ్గురు గురువులకు సన్మానం చేసిన గెడ్డం నూకాపతి గెడ్డం. సత్తిబాబు నాగేశ్వరరావు, రాజు సెట్టింశెట్టి. తాతబ్బాయి గెడ్డంనాగేషు గెడ్డం. భీమయ్య గూడి.సత్తిబాబు సంస్కృతి ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ కూరాకుల రాజా గ్రామ కన్వీనర్ సహ కన్వీనర్ కే .నాగు కర్రెడ్ల.యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండల వైసిపి అధ్యక్షుడు అడపా పార్థసారథి పార్టీ సభ్యత్వం కి పదవి కి రాజీనామా.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



వై ఎస్ ఆర్ సి పి మండల అధ్యక్ష పదవికి, పార్టీకి రాజీనామా రాజీనామా చేస్తున్నట్లు అడపా పార్థసారథి శనివారం తెలిపారు. ఈ మేరకు ఆయన పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి తన రాజీనామా పత్రాన్ని పోస్ట్ ద్వారా పంపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తన వ్యక్తిగత సమస్యలతో పార్టీని వీడుతున్నాట్టు తెలిపారు. యువతలో మంచి పట్టున్న పార్థసారథి పార్టీని వీడడంతో మరి కొంతమంది వైసీపీకి గుడ్ బై చెప్పే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నియోజకవర్గంలో రాజకీయాలకు కేంద్ర బిందువుగా ఉన్న లింగంపర్తి గ్రామానికి చెందిన పార్థసారథి పార్టీని వీడడం ముందు పార్టీలో ఎన్ని మార్పులు వస్తాయోనని పలువురు చర్చించుకుంటున్నారు.

## షష్టి బందోబస్తు పరిశీలించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్

ప్రజాభూమి, గొల్లప్రోలు



గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద షష్టి సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును శనివారం కాకినాడ జిల్లా పోలీస్ సూపరిండెంట్ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. అనంతరం ఆలయాన్ని సందర్శించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ వెంట పిఠాపురం సిఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సుబ్రమణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాలు

ప్రజాభూమి, గొల్లప్రోలు



సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి ఉత్సవాలను గొల్లప్రోలు పట్టణ,మండల పరిధిలో శనివారం ఘనంగా నిర్వహించారు.సుబ్రమణ్య స్వామి వారి షష్టి ఉత్సవాలను పురస్కరించుకొని తాటిపర్తి గ్రామంలో తెల్లవారుజామున 3 గంటల నుంచి స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు నిర్వహించారు. అనంతరం పంచామృత సహిత సుగంధ ద్రవ్య అభిషేకములు చేసి పుష్పార్చన అలంకరణ చేసారు. అభిషేక కార్యక్రమాలను దైవజరత్న ఆకొండి వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రధానఅర్చకులు అకొండి ప్రభాకరశాస్త్రి,చైతన్య నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ కుంపట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. సంతానం లేని మహిళలు చాలా అధికంగా రావడంతో వారికి తగిన ఏర్పాట్లు చేసారు. స్వామివారిని జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తదితరులు దర్శించుకుని పూజలు చేశారు. అలాగే ఎ పి మల్లవరంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలోనూ, గొల్లప్రోలు లోని దేవీ నగరంలో గల శ్రీ వల్లి దేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలోనూ, శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలోనూ ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

ప్రజాభూమి, గండేపల్లి



గండేపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత, ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలలో మొత్తం 41 పాఠశాలలో ఈ ఆత్మీయ సమావేశ కార్యక్రమం నిర్వహించారు. అన్ని పాఠశాలల్లోనూ పేరెంట్స్ కమిటీ, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు అధికారులు అందరి సమక్షంలో ఈ సమావేశం జరిగింది. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉన్నత అధికారులు ఇచ్చిన సూచన ప్రకారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టులను, తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు వారి యొక్క ప్రగతిని వివరిస్తూ అందించటం జరిగింది. ఈ రిపోర్టులో కేవలం హాజరు , మార్కులే కాకుండా విద్యార్థికి సంబంధించిన శారీరక ,మానసిక వివరాలతో కూడిన సమాచారాన్ని ఇవ్వడం అయినది మండలంలోని గండేపల్లి , మురారి ఉన్నత పాఠశాలలను మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి మండల విద్యాశాఖ అధికారి శ్రీ కె హెచ్ నాయక్ సందర్శించి తల్లిదండ్రులతోనూ విద్యార్థులతోనూ చర్చించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లేపల్లి లో జిల్లా విద్యాశాఖ అధికారి పి, రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో మండల విద్యాశాఖ అధికారి కె వెంకట రెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహోధ్యాయులు అందరూ పాల్గొన్నారు, అన్ని పాఠశాలలో విద్యార్థిని ఉన్న విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు అధికారులు అందరూ కలిసి సహపంక్తి భోజనాలు నిర్వహించారు.

## నాణ్యమైన విద్య,ఉన్నత ప్రమాణాలే ప్రభుత్వ లక్ష్యం

**మెగా పేరెంట్,టీచర్స్ సమావేశాలతో పండుగ వాతావరణం**

**రాజపూడి ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

ప్రజా భూమి జగ్గంపేట



నాణ్యమైన విద్య,ఉన్నత ప్రమాణాలే మన ప్రభుత్వ లక్ష్యం అని టీటీడీ పాలక మండలి సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం రాజపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్,టీచర్స్ సమావేశానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలతో అన్ని పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొందన్నారు.ఎడ్యుకేట్,ఎంగేజ్,ఎంపరర్ లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసారి మన అందరితో ఈ సమావేశాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సమావేశాలతో విద్యార్థుల తల్లి తండ్రులు సూచనలు, సలహాలతో విద్యార్థులకు అవసరమైన విధంగా చర్యలు తీసుకుంటామని , తద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలను మరింత మెరుగు పరిచేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని విద్యాశాఖమంత్రి లోకేష్ తెలిపారన్నారు.ఇందు కోసం అవసరమైన నిధులను విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ఇచ్చిన సలహాలను, సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని జ్యోతుల నెహ్రూ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, రాజపూడి సర్పంచ్, రాజపూడి కూటమి నాయకులు, రాజపూడి విద్యా కమిటీ, రాజపూడి హై స్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న మురళీకృష్ణంరాజు

### అనారోగ్య బాధితరాలకు ఆర్థిక సాయం అందించిన ముదునూరి

ప్రజాభూమి శంఖవరం :



షష్టి సందర్భంగా రాజ పాలెం గ్రామంలో గల సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత ముదునూరి మురళీకృష్ణం రాజు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ముదునూరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి,అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ కుమారస్వామి సర్ప రూపంలో భూలోకంలోకి అడుగిడిన రోజునే సుబ్రహ్మణ్య షష్టి అని పేరు ఆ స్వామి దయతో ప్రతి కుటుంబం ఆయురారోగ్య,ఐశ్వర్యములతో వర్ధిల్లాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ అర్చకుని ముదునూరి సన్మానించారు. నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్న ముదునూరి శనివారం రాచపల్లి గ్రామానికి చెందిన సిలికోటి వీరలక్ష్మి గుండె సమస్యతో బాధపడుతున్నారని విషయం తెలుసుకున్న ముదునూరి ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని 5000 ఆర్థిక సాయం అందించారు.ముదునూరి మాట్లాడుతూ సంపాదించే వాళ్ళు చాలామంది ఉన్న,పేదవారిన ఆదుకునే మనసు ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏనుగ శ్రీనివాస్, మొల్లి వీరబాబు, నాని పల్లి చంటి, ముదునూరి సీతారామరాజు, జవ్వల దొరబాబు, మాగాపు శివ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## రామచంద్రపురం లో అంగరంగ వైభవంగా షష్టి ఉత్సవాలు


ప్రజా భూమి జగ్గంపేట



కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో గత ఆరు రోజుల నుంచి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద షష్టి ఉత్సవాలు రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయికుమార్ శేఖర్ మరియు జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గణపతి హోమం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హోమం, రుద్ర హోమం, పూర్ణాహుతి హోమాలు నిర్వహించారు. శనివారం షష్టి సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. షష్టి రోజు ప్రసాద వితరణ చేపట్టారు. ఆలయం వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో తుమ్మలపల్లి సాయి చందు గారు పాల్గొన్నారు

## ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోవిద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ ఆకస్మికంగా సందర్శించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా పిల్లి రమేష్ మాట్లాడుతూ కార్పొరేటు సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసించడం జరుగుతుందని ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు,తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి.అబ్బాయి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కే.సత్యనారాయణ,వైస్ చైర్మన్ కె సూర్య కుమారి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.లక్ష్మీ తులసి, ఫస్ట్ అసిస్టెంట్ వెన్నా శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు ఎం. చిన్నబాబు,ఎం.లోవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రముఖుల ప్రత్యేక పూజలు

ప్రజాభూమి శంఖవరం :





శంఖవరం మండలంలోని సిద్ధివారిపాలెం గ్రామంలో గల ఆంధ్రాశబరిమలైలో గల అయ్యప్ప స్వామిని రాజమహేంద్రవరం కు చెందిన ప్రముఖ వైద్యుడు కందుల సాయి, హైదరాబాద్ హైకోర్టు లాయర్ సుబ్రహ్మణ్యం దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి వీరిచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఇరువురికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి,అనంతరం ఆలయ ప్రాంతాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 కొండల్లో వెలసిన ఆంధ్రా శబరిమలై అచ్చం కేరళ శబరిమలై మాదిరిగా ఉందని, పచ్చని పొలాలు, ఎతైనకొండలు, జలదారులు నడుమ ఆలయం నిర్మించిన కుసుమంచి శ్రీనివాసరావును అభినందించవలసిందేనని కొనియాడారు.

## తునిలో వై ఛానల్ కార్యాలయంప్రారంభోత్సవం

ప్రజా భూమి తుని

వై.ఛానల్ఓ ప్రభంజనం.. ఆవిష్కరణ జరిగిన ఏడాదిలోనే సంచలన కథనాలతో వీక్షికుల హదయాలు తాకిన వై.చానల్... సీనియర్ పాత్రికేయుడు పసగడుగుల రాంబాబు సారథ్యంలో మాసా వెంకట రమణ,పారుపల్లి నవీన్ల హత్తుకుపోయిన చిత్రీకరణలతో వై.ఛానల్ పరుగులు పెడుతోంది.ఎక్కడ సభలూ, సమావేశాలు జరిగినా నిర్వాహకులు అందురూ అచ్చటనే ఉన్న సమయంలోనే కళ్ళకు కట్టే కథనాలు వండి వార్చి ప్రేక్షకుల ముంగిటకు తెస్తున్న వై.ఛానల్ మెరుపు వేగం వేరే చెప్పనవసరం లేనే లేదు.జర్నలిజంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న వై.ఛానల్ ఔత్సాహిక జర్నలిస్టులను తట్టి లేపి బుల్లి తెర ప్రసారాలకు సిద్ధపడుతున్న నేపథ్యంలో తుని లో తుని కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించింది.మేనేజింగ్ డైరెక్టర్ యనమల రాజేష్, సీఈవో పసగడుగుల రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక సాయి నగర్లో నూతన కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్యఅతిధులుగా తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విఫ్ యనమల దివ్య హాజరు కాగా అతిథిగా మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు విచ్చే సారు. ప్రధాన కార్యాలయాన్ని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య, రామకృష్ణుడు ప్రారంభించగా న్యూస్ డెస్క్ విభాగాన్ని యనమల దివ్య,న్యూస్ స్టూడియోను రాజా అశోక్ బాబు ప్రారంభించారు.అనతి కాలంలో ప్రభంజనం సష్టించిన వై.ఛానల్ ప్రజాసమస్యల పరిష్కార దిక్సూచిగా నిలవాలని,నిజాన్నినిర్భయంగా వెలికితీయాలని ఆకాంక్షించారు.



## ఎం పీ పీ స్కూల్లో తల్లితండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

### విద్యార్థులు సర్పంచ్ దంపతులకు పూలతో స్వాగతం పలికారు





ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మండలం రాయవరం రైల్వే స్టేషన్ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నందు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ కే సారపు భాగ్యమ్మ కోటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొ న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ఒత్తిడి పెట్టవద్దని వారికి ఇష్టమైన చదివే చదివించాలని తల్లిదండ్రులు ను కోరారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తొందర్లోనే ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు అమ్మకు వందనం కార్యక్రమం క్రింద ప్రతి విద్యార్థికి అందుతుందని ఆయన అన్నారు స్కూలుకు కావలసిన ఎటువంటి ఆర్థిక సహాయం అయినా నా వంతుగా అందిస్తానని ఆయన అన్నారు ఉప సర్పంచ్ సానంగుల అనసూయమ్మ కుమారుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు సమానత్వ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి ప్రతి తల్లి తండ్రి పిల్లలను ఉదయం ఎనిమిది గంటలకి స్కూలుకు పం త్పాలని ప్రతిరోజు తల్లిదండ్రులు స్కూల్లో టీచర్స్ ఏమేమి పాఠాలు చెబుతున్నారు అనే విషయాన్ని పరీక్షించాలని అని ఆయన అన్నారు కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు అందుకోవడం పెద్ద కష్టమైన పని కాదని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో మాజీ పేరెంట్స్ అధ్యక్షుడు చిన్న 7మల్లయ్య మరియుస్కూల్ పేరెంట్స్ అధ్యక్షుడు జి రాజశేఖర్. హెడ్మాస్టర్.మేకల .వెంకటసుబ్బయ్య ఏ మేరీ గోల్డ్.. పి రమాదేవి ఏ మంగమ్మ ఎస్.కె హుస్సేన్ పీరా పి అయుముల్లా ఖాన్ మరియు విద్యార్థి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగే విధంగా అవగాహన కల్పించండి

### - మెప్మా సిబ్బందికి సూచించిన కమిషనర్ సంఘం శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



పురపాలక సంఘ వ్యాప్తంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను గుర్తించి, ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఎదిగే విధంగా అవగాహన కల్పించడంతో పాటు బ్యాంకు అధికారులతో చర్చించి రుణాలు ఇప్పించి ప్రోత్సహించాలని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు మెప్మా సిబ్బందికి సూచించారు. శనివారం మెప్మా జిల్లా అధికారులు భవాని, కాటమయ్యలు హిందూపురం పురపాలక సంఘ మెప్మా విభాగాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మెప్మాలో అమలవుతున్న మహిళా సంఘాల ప్రొఫైలింగ్, సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల సర్వే, పీఎం స్వానిధి రుణాలు, సూర్య ఎకనామిక్ సర్వేలో హిందూపురం పురపాలక సంఘం ముందంజలో ఉండడంతో సిబ్బందిని వారు అభినందించారు. అనంతరం వారు కమిషనర్ సంఘం శ్రీనివాసులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మహిళా సంఘాల ద్వారా మహిళలకు రుణాలు ఇప్పించడం తో పాటు ఆదాయ అభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎం.ఎస్.ఎం.ఈ) పథకం గురించి ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ప్రతి కుటుంబాన్ని పారిశ్రామికవేత్తగా తయారు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మెప్మా లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరును తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో టీఎంసీ గంగులయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు నాగేశ్వరి, పరంజ్యోతి, తౌసీఫ్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల వద్ద అపరిశుభ్రతపై ఫిర్యాదు

### -సత్వరమే స్పందించిన డెలిగేట్ మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ఎన్.ఎస్. పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రధాన గేటు సమీపంలో కళాశాల హాస్టల్ ప్రక్కన అపరిశుభ్రత పేరుకుపోవడం, పందులు స్వైర విహారం చేస్తూ దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి తో పాటు విద్యార్థినిలు శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ బలరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు దృష్టికి వాట్సప్ ద్వారా ఫోటోలతో సహా ఫిర్యాదు చేశారు. ఇందుకు చైర్మన్, మున్సిపల్ కమిషనర్లు వెంటనే స్పందించి అక్కడ పరిశుభ్రత పనులు చేయించారు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి కళాశాల పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించడంతోపాటు బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయించారు. ఫిర్యాదు చేసిన వెంటనే సమస్యను పరిష్కరించడం పట్ల మున్సిపల్ అధికారులకు, చైర్మెన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యతగా మెలగాలి

### ఆత్మీయ కలయికలో పలువురు వక్తలు.

ప్రజా భూమి, లేపాక్షి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కన్నుల పండుగగా సాగింది. మండల పరిధిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, కస్తూరిబావిద్యాలయం, లేపాక్షి జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, అంబేద్కర్ గురుకుల పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతోనే విద్యార్థులు, పాఠశాల అభివృద్ధికి అవసరమైన విషయాలను చెప్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధిపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, లేపాక్షి మండల కన్వీనర్ జయప్ప తదితరులు పాల్గొన్నారు.





## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం శత వసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత వేదికగా జరిగిన తల్లి తండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగిందివిద్యార్థులు ఇష్టపడిచదివితే. ఏదైనాసాధించవచ్చని.. ఎందరో గొప్ప నాయకులు,వ్యక్తులు నిత్యం మన కళ్లెదురుగా ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకుని ప్రతీ విద్యార్థి చక్కగా కష్టపడి చదివి, ఉన్నత స్థానం లోకి రావాలని తద్వారా మీ తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి, చివరగా దేశానికి ఇతోదికంగా సేవ చేయాలని .. ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి అభిలషించారు.తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు సమాజం మధ్య సత్సబంధాలు ఏర్పడితే విద్యార్థి మీద అనుకూల ప్రభావం ఏర్పడి చదువులో చక్కగా రాణిస్తారని ఆ ఉద్దేశ్యంతోనే రాష్ట్ర చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా ఇటు వంటి మెగా తల్లిదండ్రుల సమావేశం ఏర్పరిచినట్లు ఆయన పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన మార్కాపురం రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ వెంకట నాగ త్రివినాగ్ మాట్లాడుతూ. చక్కనివాతావరణంలో బహు చక్కగా నడుస్తున్న పాఠశాల ఎన్నో పాఠశాలలకు స్పూర్తి అని కొనియాడారు. విద్యార్థులు చక్కటి క్రియేటివిటీ తో విన్నూతనంగా ఆలోచిస్తూ సత్ఫలితాలు పొందుతున్నారని, ఉపాధ్యాయులు వారిని అంతే ఇష్టంగా ప్రోత్సహిస్తున్నారని అదే విధంగా ముందు ముందు ఇంకా చక్కగా పనిచేసి ఉత్తమ ఫలితాలు పొందాలని అభిలసించారు.



పట్టణ ఎస్ఐ రాజా రాంమోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ క్రైమ్ గురించి అవగాహన ఉండాలని, వివిధ రకాల పద్ధతుల్లో రకరకాలమోసాలుజరుగుతున్నాయని, సోషల్ మీడియా అయిన వాట్స్ అప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ , ఆన్ లైన్ గేమ్స్ లాంటి వాటి తో మోసాలు చేస్తారని వాటిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఇటీవల వాట్స్ అప్ లో ఫోన్లు చేసి బెదిరిస్తూ డబ్బులు గుంజుతున్నారని అటువంటి వాటి పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారుఈ కార్యక్రమం లో ఎమ్మార్వో, మున్సిపల్ కమీషనర్..ఎంఇఓ, ఎస్ఎంసీ. చైర్మన్, వైస్చైర్మన్, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను విదేశాల్లో చదివించిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుంది

**-సెల్ ఫోన్లు, టీవీలు కట్టిపెట్టి.. మీ పిల్లల వైపు చూడండి**

**-తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో పరిటాల సునీత సూచన**

**-మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ బడులకు పెద్ద పండుగ తీసుకొచ్చారు**

ప్రజాభూమి, రాప్తాడు





ఇళ్లలో సెల్ ఫోన్లు, టీవీలు కట్టిపెట్టి మీ పిల్లల వైపు కాసేపు చూడాలని తల్లిదండ్రులకు.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆమెకు గ్రామస్తులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణంలో కొన్ని ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. మధ్యాహ్నం అందరితో కలసి భోజనం చేశారు. భోజనం నాణ్యత గురించి విద్యార్థులనడిగి ఆరా తీశారు. పాఠశాలకు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరఫున లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లోనే ఇలాంటి తల్లిదండ్రుల సమావేశాలు జరుగుతుంటాయని.. కానీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వినూత్నంగా ఆలోచించి ప్రభుత్వ బడుల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. దేశ చరిత్రలో ఇలాంటి సమావేశాలు ప్రభుత్వ బడుల్లో జరిగింది.. ఒక ఆంధ్రప్రదేశ్ లో మాత్రమేనన్నారు. తల్లిదండ్రులను పాఠశాలకు తీసుకొచ్చి ఇక్కడ ఒక పండుగ వాతావరణం కనిపించేలా చేశారని అన్నారు. అయితే ఇక్కడ చెప్పిన అంశాల గురించి తల్లిదండ్రులు ఆలోచించాలని... మీ పిల్లలు ఎలా చదువుతున్నారని అంశాల గురించి తెలుసుకోకపోతే.. అది పెద్ద నష్టానికి దారితీస్తుందన్నారు. మీరు పని ఒత్తిడిలో ఉండి ఉండొచ్చు కానీ... ఒక పది నిమిషాలు పిల్లల కోసం కేటాయించకపోతే వారు దారి తప్పే అవకాశం ఉందన్నారు. చదువులో కూడా వెనుకపడతారన్నారు. ఇళ్లలో టీవీలు, సెల్ ఫోన్లు అన్ని పక్కనపెట్టి పిల్లల కోసం వారి చదువుల కోసం కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. ఎక్కడైనా విద్యార్థులు చదువుల్లో వెనుకబడితే పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులతో మాట్లాడే పరిస్థితి రావాలన్నారు. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అమోఘమని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పేద విద్యార్థులను విదేశాల్లో చదివించాలని... ఇప్పుడు నారా లోకేష్ అంతకంటే ఎక్కువగా విద్య కోసం పాటుపడుతున్నారని అన్నారు. రాప్తాడు పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 20 రోజులలో పాఠశాల ఆవరణంలో సభవేదికపై షెడ్డు నిర్మిస్తామన్నారు. అలాగే సీసీ రోడ్డుతో పాటు క్రీడల కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పరిటాల సునీత అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లక్ష్మీదేవి , సర్పంచ్ సాకే తిరుపాల్ , తాసిల్దార్ విజయకుమారి ఎంపీడీవో విజయలక్ష్మి, సిఐ శ్రీహర్ష , ఎంఈఓ మల్లికార్జున , హెచ్ఎం సాంబశివుడు తెదేపా మండల కన్వీనర్ పంపు కొండప్ప ,ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , మాజీ కన్వీనర్ నారాయణస్వామి , అంపాపురం జయప్ప, ముత్యాలు , గోలిపట్ల శ్రీనివాసులు, ఇంద్ర, జూటూరు రామకృష్ణ, శివ, నరేంద్ర , బీరన్న, మహేష్ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


## కేశవపురంలో ప్రభుత్వ పండుగగా ఘనంగా మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్

ప్రజాభూమి, అనంతపురము



జిల్లాలోని గార్లదిన్నె మండలం, కేశవపురం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ పండుగగా ఘనంగా మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ జరిగింది. శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఈ సమావేశం కనుల పండుగగా జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ, ఈ సమావేశము పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పిల్లల ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు అందజేశారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ.. పిల్లల ప్రగతి, విద్యకు ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషిని అభినందించారు. పాఠశాలనందు తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు మొదలైన, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం బహుమతులను అందజేశారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలు అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు అనిత, టీచర్ చంద్రశేఖర్, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మీ యమున, పాఠశాల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా భూమి, అనంతపురం





మున్సిపల్ కార్మికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనవని.. వారికి ఏమిచ్చినా తక్కువేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్, మహిళా కార్మికులకు చీరలను ఆయన పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాయిత్య, కమిషనర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ వాస్తవంగా దసరా కంటే ముందుగా ఈ దుస్తులు అందించాల్సి ఉందని... అయితే డిస్ట్రిబ్యూటర్ ఆలస్యం చేయడం వలన జాప్యం జరిగిందన్నారు. వచ్చే ఏడాది నుంచి దసరా లోపే ఈ దుస్తులు పంపిణీ చేస్తామని.. అలాగే దసరా పండుగను మున్సిపల్ కార్యాల యం జరుపుకునే విధంగా చూడాలని మేయర్ కు సూచించారు. ప్రస్తుతం 248 మంది రెగ్యులర్ కార్మికులకు మాత్రమే దుస్తులు వచ్చాయని..కాంట్రాక్టు కార్మికులకు కూడా దుస్తులు అందేలా చూస్తామన్నారు. కార్మికుల న్యాయంగా దక్కాల్సిన వాటి కోసం ధర్నాలు చేయవద్దని... మీ సమస్యలు ఏమున్నా నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ధర్నాలు చేయడం వల్ల ఎలాంటి సమస్యలు పరిష్కారం కావన్నారు. మీరు మరోసారి ధర్నాలకు దిగితే కచ్చితంగా ఆరోజును పని దినంగా లెక్కిస్తారని అన్నారు. పదేళ్ల క్రితం ఉన్న మున్సిపల్ కార్మికుల సంఖ్యనే.. ఇప్పుడు కూడా ఉందని.. వారి సంఖ్యను మరింత పెంచే విధంగా చూడాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. ఖచ్చితంగా ఈ అంశాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేటర్లు ఒకటవ వార్డ్ కార్పొరేటర్ డి. లాలుసాబ్, జనబలం బాబా, శాంతి సుధా, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిడిపి నాయకులు ఇస్మాయిల్, తొండపునాటి రమేష్, మధుసూదన్ గౌడ్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డా అంబేద్కర్ గు రుకులపాఠశాల లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం రాయవరం అసిస్ ఇండియా ప్రక్కన ఉన్న కస్తూరిబాయి గురుకుల పాఠశాలలో. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్కాపురం డిఓఎస్పి యు నాగరాజు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు విద్యార్థి దశనుండే చక్కని క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని ఇప్పటి నుండే ఉన్నత లక్ష్యం ఎంచుకొని దాన్ని సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులపై టీచర్స్ కు సరైన అవగాహన ఉండాలనివిద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ఒత్తిడి పెంచవద్దని వారికి ఇష్టమైన చదువే చదివించాలని తల్లిదండ్రులతో అన్నారు. అప్పట్లో 1994 వ సంవత్సరంలో అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మ విదేశీ పర్యటన నిమిత్తం ఒమన్ దేశం వెళ్లారని రాష్ట్రపతి గౌరవార్థం సాధారణంగా ప్రోటోకాల్ అధికారులు ఎయిర్పోర్టులో రిసీవ్ చేసుకుంటారని కానీ ఆరోజు ఒమన్ దేశ రాజు రాష్ట్రపతి ని రిసీవ్ చేసుకుని తానే స్వయంగా కారు నడుపుతూ రాష్ట్రపతి ని తీసుకొని ప్యాలస్ కు వెళ్లారని కారణం అడిగితే ఒమన్ దేశ రాజు గారు పూణేలో కొంతకాలం తన విద్యను అభ్యసించారని అప్పట్లో శంకర్ దయాల్ శర్మ తనకి పాఠాలు చెప్పారని ఆ గౌరవంతోనే తానే ఎయిర్పోర్ట్ కు వెళ్లి రిసీవ్ చేసుకున్నానని అని అన్నారు.అప్పట్లో గురువులకు ఆ రకమైన గౌరవం ఉండేదని గుర్తు చేశారు.ఆర్టికల్ 17ఆ ప్రకారం 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు నిర్బంధ విద్య చట్టం అమల్లో ఉందని తల్లిదండ్రులు ఎవరు పిల్లలను పాఠశాలకు పంపకుండా ఉండవద్దని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు పట్టణ ఎస్ఐ సైదుబాబు ప్రిన్సిపాల్ ఆశలతో వైస్ ప్రిన్సిపాల్ కె.వి శ్రావణి లక్ష్మి మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ప్రజాభూమి



# మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం

ప్రజాభూమి పోరుమామిళ్ల:




మండలపరిషత్ ప్రాధమికొన్నత పాఠశాల పిట్టిగుంట యందు, మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది, ప్రధానోపాధ్యాయులు వి. నారాయణ అధ్యక్షులుగా, సర్పంచ్ ముమ్మడి రెడ్డి జయమ్మ, ఎస్ యం ఎస్ చైర్మన్ బూసిరెడ్డి వెంకటలక్ష్మి, మరియు గౌరవ అతిధిలు డాక్టర్ డి. మార్కరెడ్డి రిటైర్డ్ డియంహెచ్ఓ, తలిదండ్రులు, గ్రామస్తులు విధ్యార్థిని విద్యార్థులు, పాట శాల ఉపాధ్యాయులు, రమణ రెడ్డి, అరుణ, నారాయణరెడ్డి, పాటశాల అభివృద్ధి కోసం, విద్యార్థుల అభివృద్ధి కోసం, ప్రతి ఒక్కరూ పాటుపడాలి అని, పిల్లలకు నైతిక విలువలు ముఖ్యం అని పెరుక్కొన్నారు.

## వైయస్ జార్జి రెడ్డి కి నివాళులర్పించిన వైఎస్ కుటుంబ సభ్యులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో డిగ్రీ కళాశాల రోడ్డులోని వైయస్సార్ బరియల్ గ్రౌండ్ లో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు దివంగత వైయస్ జార్జి రెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా వైఎస్ కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. జార్జి రెడ్డి సమాధి వద్ద జార్జిరెడ్డి సతీమణి వైయస్ పెద్ద భారతమ్మ,కుమారుడు వైఎస్ సునీల్ రెడ్డి, జార్జి రెడ్డి సోదరుడు వైయస్ సుధీకర్ రెడ్డి,మనవడు సాహెల్ రెడ్డి,వివేకా సతీమణి వైయస్ సౌభాగ్యమ్మ లు పుష్పగుచ్చాలను ఉంచి నివాళులర్పించారు అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. వైకాపా నాయకులు ఓతూరు రసూల్, అంకాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ ప్రసాద్, రెడ్డి కమ్యూనిటీ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, రఘునాథ రెడ్డి, గంగిరెడ్డి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## వేధింపుల కేసులో విచారణ ముమ్మరం

ప్రజాభూమి, పులివెందుల



వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ అధికారి రామ్ సింగ్ బెదిరిస్తున్నాడని గత సంవ త్సరం వైఎస్ నర్రెడ్డి సునీత రెడ్డి, భర్త రాజశేఖర్ రెడ్డి, రామ్ సింగ్ లపై వైఎస్ వివేక పిఏ కృష్ణారెడ్డి ప్రవేట్ కంప్లైంట్ వేసిన విషయం విధితమే.ఇందులో సాక్షులను విచారించి వీడియో రికార్డ్ చేయాలని ఆదేశించిన ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ గత నెల రోజుల కిందట ఈ కేసు విషయమై కృష్ణారెడ్డిని విచారించి,ఈ కేసులో సాక్షులుగా ఉన్న వారికి 160 సెక్షన్ కింద విచారణకు రావాలని నోటీసులు జారీ చేసి న నేపథ్యంలో శనివారం పులివెందుల డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ మురళి నాయక్ విచారణ చేపట్టారు విచారణకు హాజరైన వారిలో పీఏ కృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి కుమారుడు మూలి రాజేష్ కుమార్ రెడ్డి, లాయర్ ఓబుల్ రెడ్డి, భరత్ యాదవ్, ఈసీ సురేంద్ర నాథ్ రెడ్డి, రఘునాథ రెడ్డిని విచారించిన పోలీసులు మరి కొంతమంది సాక్షులను విచారించనున్నామని డిఎస్పి మురళి నాయక్ తెలిపారు.

## మత్తు పదార్థాల వలన కలిగే దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి పులివెందుల టౌన్




పులివెందుల పట్టణంలోని జె.ఎన్.టి.యు. ఇంజనీరింగ్ కళాశాలలో మత్తు పదార్థాల వలన కలిగే దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల డిఎస్పి బి.మురళి నాయక్ , టౌన్ సిఐ టి.నరసింహులు , రూరల్ సీఐ ఎన్.వెంకట రమణ ,ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్,వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ ,హాస్టల్ మేనేజర్ డాక్టర్ జి.మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు అంటే ఏమిటి, వాటి వలన కలిగే దుష్ఫలితాలు, తద్వారా బాధిత కుటుంబం సమాజంలో పడే ఇబ్బందులు, విద్యార్థుల జీవితం పై,ఆరోగ్యం పై వాటి ప్రభావాన్ని సవివరంగా వివరించారు. విద్యార్థులు తెలుసుకొని వారు మరికొందరికి అవగాహన కల్పించాలని, ఇప్పటికే బాధితులైన వారికి ఎక్కడ చికిత్స చేస్తారు అనే విషయాలను తెలియజేశారు. ఒక వ్యక్తి మత్తు పదార్థాలకు బానిసయితే ఆ వ్యక్తి చదువు, జీవితం, ఆరోగ్యమే కాక కుటుంబమంతా చితికిపోతుంది అన్నారు. తద్వారా సమాజం ఇబ్బంది పడుతుంది, దేశ భవిష్యత్తు ప్రశ్నార్థక మవుతుంది అన్నారు. కావున ప్రతి విద్యార్థి తన జీవిత అభివృద్ధికి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా జాగ్రత్తపడి బంగారు భవిష్యత్తును సుగమం చేసుకోవాలని వారికి తెలిపారు. అనంతరం డిఎస్పిని వారు సత్కరించారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ప్రజాభూమి, వేముల

వేముల మండలంలోని నేడు ఆదివారం మరమతుల కారణంగా వేల్పుల సబ్ స్టేషన్ పరిధిలోని యు సి ఎల్ ఫీడర్ బెస్తవారిపల్లె భ్రమరాంబ ఫీడర్ లలో నందు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును ,ఏ ,ఈ శ్రీనివాసుల తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాభూమి,వేముల



వేముల సమీపంలో శనివారం సాయంత్రం జరిగినరోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి.స్థానికుల కథనం మేరకు.. తొండూరు మండలం మడూరుకు చెందిన మిద్దె విశ్వనాథ్ వేముల మండలం గొందిపల్లెకు బైకుపై బయలుదేరాడు.వేముల సమీపానికి రాగానే ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో విశ్వనాథ్కు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిని పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## శిల్పారామం అభివృద్ధికి కృషి చేస్తాం

### శిల్పారామాన్ని సందర్శించిన చైర్ పర్సన్ మంజులా రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



శిల్పారామం , వైయస్సార్ ఉలిమెల్ల లేక్ ల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శిల్పారామ చైర్ పర్సన్ మంజులా రెడ్డి అన్నారు. శనివారం ఆమె శిల్పా రామం, ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ లను ను సందర్శించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించారు. ఇంకా ఏమైనా అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉంటే అవి పూర్తి చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నా రు. అంతకు ముందుగా ఆమె మొక్కనునాటి నీరు పోశారు.ఈ కార్యక్రమం లో శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు

## ఒంటిమిట్ట చెరువుకు నీరు అందించడంలో ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరి

**ఇరిగేషన్ ఈ ఈ తీరు మార్చుకోకపోతే రైతుల ఆందోళన తప్పదు**

**శ్రీరామ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ పనులు వెంటనే ప్రారంభించాలి**

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య**



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఇరిగేషన్ ఈ ఈ ఆఫీస్ ముట్టడిస్తే కానీ ఒంటిమిట్ట చెరువు కు నిరందించే శ్రీరామ ఎత్తిపోతల పథకం పైపులైను ను మరమ్మత్తు చేయరా?. అని టిడిపి సీనియర్ నాయకులు కల్లుగీత మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మొద్దు నిద్ర పోయిన జిల్లా అధికార యంత్రాంగం అలాగే ఇరిగేషన్ ఈ ఈ కార్యాలయం ఒంటిమిట్ట మండలంలో గడచిన నాలుగు సంవత్సరాలుగా నెలకొన్న కరువుకు కారణభూతుల య్యారు. శ్రీరామ ఎత్తిపోతల పథకం పంపింగ్ మోటార్ల నిర్వహణకు కూడా నిధులు మంజూరు చేయించలేని జగన్ రెడ్డి అసమర్ధ ప్రభుత్వంలో అసమర్థంగా పనిచేసిన ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు అలాగే మొద్దు నిద్ర నటిస్తూ ఒంటిమిట్ట మండల రైతులను నట్టేట ముంచుతున్నారు. గత ప్రభుత్వంలో పట్టించుకునే నాథుడు లేకపోవడంతో అధికారులు కూడా యధా రాజా తథా ప్రజా అంటూ ఒంటిమిట్ట మండలాన్ని కరువు కాటకాలకు నిలయంగా మార్చారు. ఇరిగేషన్ ఈ ఈ తమ వైఖరి మార్చుకోక పోతే ఒంటిమిట్ట మండలం రైతులు కచ్చితంగా ఈఈ కార్యాలయాన్ని ముట్టడించడం తధ్యమని తెలియ జేస్తున్నాను. సుమారు ఒకటిన్నర నెల కావస్తున్న పనిచేస్తున్న ఒక్క మోటర్ కూడా పనిచేయ కుండా నిలిచిపోయింది కారణం తిరిగి పైప్ లైన్ డ్యామేజ్ కావడమే. పగిలిపోయిన ఈ పైపులైన్ మరమతుకు మూడు రోజుల్లో పని పూర్తి చేయవచ్చు. నిమ్మకు కు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న ఇరిగేషన్ అధికారులను మండలం రైతాంగం నాన్న శాపనార్థాలు పెడుతు న్నారు. కన్ను తెరవండి అధికారులు రా టెండర్ వేశారు ఎప్పుడు ఓపెన్ చేస్తారు ఎప్పుడు పని పూర్తి చేస్తారో అధికారులు ప్రకటించకపోతే కార్యాలయాన్ని రైతులో ముట్టడించడం ఖాయమని తెలియజేస్తున్నాను.

## చదువు సంస్కారం నేర్పుతుంది: చదువుకున్న ప్రతి ఒక్కరు సంపన్నులే

### పేరెంట్స్ ,టీచర్స్ మీటింగులో మాజీ పట్టణ అధ్యక్షుడు

ప్రజాభూమి, పులివెందుల




చదువు సంస్కారం నేర్పుతుందని,డబ్బులేని వాడు కాదు పేదవాడు చదువుకున్న ప్రతి ఒక్కరు సంపన్నులేమన పిల్లలకు మనమిచ్చే గొప్ప ఆస్తి చదువే అని మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి అన్నారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ఎంపీపీ ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయనను ప్రధానోపా ధ్యాయులు ,ఉపాధ్యా యులు దుశాల్వా తోసత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పిల్లలను చదివిచ్చే బాధ్యత మనదే.మన పిల్లలే మన దేశ భవిష్యత్తు అన్నారు. ముఖ్యంగా ఇప్పట్ల, చిన్న రంగాపురం, పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు. 2015 సంవత్సరంలో బ్రాహ్మణపల్లె గ్రామంలో హైస్కూలు మొదలైంది అన్నారు. ఈ పాఠశాల దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు.మన దేశ బంగారు భవిష్యత్తుకు మనమిచ్చే ఆస్తి చదివే అన్నారు.ప్రభుత్వాలు మారినా చదువుకు ప్రాధాన్యత తగ్గకుండా చూడాలి. అవసరం ఎంతైనా ఉందన్నా రు. పిల్లలకు కేజీ టు పీజీ చదువును ఉచితంగా ప్రభుత్వాలు చదివిస్తున్నాయి అన్నారు. స్కూల్స్ కి పంపి వారిని చదివించడమే మన పని, మన బాధ్యత అని ఆయన అన్నారు.చిన్న పిల్లలకు మొబైల్ ఫోన్స్ నుంచి దూరం ఉంచాలని పిల్లల పేరెంట్స్ ని ఆయన కోరారు. సెల్ ఫోన్ల ద్వారా యువత చెడు మార్గం పడుతున్నారన్నారు.పాఠశా లలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చాగలేరు లో ఘనంగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం

ప్రజాభూమి,వేముల



మండలంలోని చాగలేరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమావేశం శనివారం విద్యా కమిటీ చైర్మన్ అంజనమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ అర్జున్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. విద్యా కమిటీ చైర్మన్ అంజనమ్మ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారము ఆహారాన్ని అందించాలని సూచించారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ స్పెషల్ ఆఫీసర్ వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు పోటీ తత్వం గ్లోబలైజేషన్ లో ఉన్నదని అందుకు తగ్గట్టుగా విద్యార్థుల ప్రమాణాలు రూపుదిద్దుకోవాలని అన్నారు.భారత దేశం భవిష్యత్తు నేటి విద్యార్థుల ప్రతిభ పాటవాలా పైన ఆధారపడి నిర్మితం అవుతుందని తెలిపారు. విద్యార్థుల మానసిక వికాసం శారీరక సౌష్టం పెంపొందించే విధంగా బోధన పద్ధతులు శారీరక వ్యాయామం అవసరం అన్నారు.విద్యార్థుల యొక్క సమగ్ర ప్రగతికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమాజం కృషి చేయాలని విద్యార్థుల సమస్యలను ముఖాముఖిగా ఉపాధ్యాయులు మరియు త ల్లి ద ం డ్రు ల ు చర్చించడం ద్వారా విద్యార్థులలో మానసిక పరిపక్వత పొంది సమస్యలను అధిగమించే శక్తి వస్తుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ హరి చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యా పనితీరు అవసరమైన మౌలిక సదుపాయాలు చేపట్టవలసిన కార్యాచరణ ప్రతిపాదనలను పాఠశాల ప్రగతి నివేదికను సమర్పించారు.తదనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు రంగోలి టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.అధికారులు, తల్లిదండ్రులు విద్యార్థులతో కలసి సహ పంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ శిరీష,సీసీ నాగేశ్వరి, గ్రామసమాఖ్య అసిస్టెంట్ విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాపేరెంట్స్ టీచర్స్ మీటింగ్

,ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)




సింహాద్రిపురం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కోవరంగుట్టపల్లి గ్రామంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా జరిగినది ఈ కార్యక్రమంలోముందుగాతల్లిదండ్రులను,కమిటీ సభ్యులనువిద్యార్థులు పూల బొకేలతో ఆహ్వానం పలుకుతూ పాఠశాలలోకి రమ్మని పిలుపు అందిం చారు. తర్వాత వచ్చిన తల్లిదండ్రులతో పాఠశాల ఉపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి గారు, అంగడి నాగేంద్ర ,సిఆర్పి సురేంద్ర నాథ రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ శివకుమార్ తల్లిదండ్రులతో పాఠశాల ప్రగతి ని గురించి చర్చించారు. ముఖ్య అతిథులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, సూర్యనారాయణ, పీహెచ్సీ డాక్టర్ ప్రత్యూష కార్యక్రమానికి విచ్చేశారు. తర్వాత ముఖ్య అతిథు లకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది. తరువాత విద్యార్థులు తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ని తల్లిదండ్రులు తిలకించి ప్రశంసించడం జరిగింది.తర్వాత తల్లిదండ్రులకు ఆటల పోటీలు, మ్యూజికల్ చైర్స్, రంగవల్లుల పోటీలు నిర్వహించడం జరిగింది. తర్వాత పోటీల లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం జరిగింది. తర్వాత డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థు లు అందరూ కలిసి సహపంక్తి భోజనంచేయడం జరిగింది.

## ఉమ్మడి ప్రభుత్వం అభివృద్ధికి బాట వేసి అందరి ప్రభుత్వం

### బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి




ప్రజాభూమి ముద్దనూరు

ఉమ్మడి ప్రభుత్వం అభివృద్ధికి భాట వేసేఅందరి ప్రభుత్వంఅని, రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర బడ్జెట్ లో ఆశాఖకు 29 వేల కోట్లు కేటాయించిన ఉమ్మడిరాష్ట్ర ప్రభుత్వానికి విద్యాశాఖ మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణంలో శనివారం జరిగిన మెగా పేరెంట్స్ సమ్మేళన సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివితేనే ప్రభుత్వం నుండి అందే పథకాల లబ్ది అవకాశాలు ఎక్కువ ఉన్నాయని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు సమన్వయంతో చర్చించుకుంటూ విద్యార్థుల కృషికి దోహదపడాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం సీఐ దస్తగిరి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులకు డ్రగ్స్ వాటి పర్యా వ్యసనాల పై అవగాహన కల్పిస్తూ వీరి మాటలతో పాటు విద్యార్థులు కూడా అవగాహన కల్పించుకోవాలని అన్నారు. అలాగే 1988 డ్రగ్స్ యాక్ట్ ప్రకారం డ్రగ్స్ వినియోగించిన, రవాణా చేసిన కఠినమైన చట్టాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు క్రీడా కార్యక్రమాలు, వారి తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వరద కిషోర్ రెడ్డి ఎంపీడీవో ముకుంద రెడ్డి ఎంఈఓ నాగేశ్వర్ నాయక్ హెచ్ ఎం రాజబాబు, పి ఈ టి మాధవరెడ్డి, పాఠశాలల ఉపాధ్యాయులు, మండల, గ్రామ, నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చోళసముద్రం ఉన్నత పాఠశాలకు మెగా ప్రింటర్ అందజేత.

ప్రజా భూమి, లేపాక్షి:

మండల పరిధిలో సముద్రం ఉన్నత పాఠశాలకు రమామణి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ తన తండ్రి కరణం విజయ రావు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ కు మెగా ప్రింటర్ను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పాఠశాల కమిటీ చైర్మన్ చిన్నకృష్ణ, మిత్ర మండలి సభ్యులు గంగరాజు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర హెూంశాఖమంత్రి అమిత్ షాను కలసిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



ప్రజాభూమి బ్యూరో, అనంతపురం

కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాని మర్యాద పూర్వకంగా కలిసి విపత్తు నిర్వహణ మెనేజ్మెంట్ గురించి మరియు రాష్ట్రంలో జరిగిన విపత్తుల సమయంలో చేపట్టిన సహాయక చర్యలు మరియు నష్టపరిహారం గురించి బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తో కలిసి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర హెూమ్ మంత్రి తో చర్చించారు.

# తపాలా జీవిత బీమాతో ఎన్నో ప్రయోజనాలు

## -తపాలా ఉద్యోగుల అవగాహన ర్యాలీ-11 నుండి మహా బీమా మేళా



ప్రజాభూమి, హిందూపురం టౌన్

బీమా సౌకర్యం పొందడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఒనగూరుతాయని స్థానిక హెడ్ పోస్ట్ మాస్టర్ మార్కండేయులు పేర్కొన్నారు. హిందూపురం తపాలా పోస్టల్ సూపరింటెండెంట్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలో జీవిత బీమాపై అవగాహనర్యాలీ నిర్వహించారు. పట్టణ పురవీధులు గూండా ఈ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా హెడ్ పోస్టుమాస్టర్ మార్కండేయులు మాట్లాడుతూ, గతంలో జీవిత బీమా ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే తీసుకునే అవకాశం ఉండేదన్నారు. అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం సడలించిన నిబంధనలతో ఏదయినా డిగ్రీ అర్హత కలిగిన ప్రైవేటు ఉద్యోగులు, వైద్యులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ఇంజనీర్లు సైతం తపాలా జీవిత బీమా పొందే అవకాశం ఉందన్నారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఉద్దేశంతోనే అవగాహన ర్యాలీ చేపట్టినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సడలించిన నిబంధనలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ బీమా సదుపాయం పొందాలన్నారు. ఇందులో భాగంగా ఈనెల 11, 12వ తేదీల్లో మహా బీమా మేళ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పోస్టల్ కార్యాలయ వెంకటేష్, తదితర ప్రధాన తపాలా కార్యాలయ ఉద్యోగులు, పోస్ట్ మెన్లు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ బడులు మారబోతున్నాయి

## పాఠశాలకు 50వేల రూపాయలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే దగ్గుపాటి.



ప్రజాభూమి, అనంతపురం

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ బడులను తీసుకెళ్లే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకుంటున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం అనంతపురం నగరంలో జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్లో ఆయన పీటీఎం సమావేశాలకు హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటికి ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. పాఠశాల అభివృద్ధి కోసం తనవంతుగా 50వేల రూపాయలు ఆర్థిక సాయం ఎమ్మెల్యే దగ్గుపాటి అందించారు. ఆ తర్వాత తపోవనంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన భోజనం చేశారు. తపోవనంలోని జెడ్పి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి పాఠశాల అభివృద్ధికి 50వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విద్యార్థులనడిగి పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు చదువు బాగా చెబుతున్నారా... అలాగే మధ్యాహ్న భోజనం ఎలా ఉందన్నది ఆరా తీశారు. పిటిఎం సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం అని తల్లిదండ్రులనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు ఇలాంటి సమావేశాలు జరగలేదన్నారు. ఇది మంత్రి నారా లోకేష్ చొరవ వలనే జరిగిందన్నారు. ముఖ్యంగా ఇక నుంచి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సమావేశాలు నిర్వహించి ప్రతి క్లాస్ టీచర్ తరగతి గదిలో.. ప్రతి విద్యార్థికి సంబంధించిన అంశాలను తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. చదువులో వెనుకబడిన లేదా విద్యార్థుల ప్రవర్తన సరిగా లేకపోయినా అది తల్లిదండ్రులను దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో ఈబి దేవి, ఆర్డిఓ కేశవ నాయుడు, ఎమ్మార్వో హరికుమార్, ఎంఈఓ వెంకటస్వామి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, మాజీ కార్పొరేటర్ సరళ, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, మహిళా నాయకురాలు వడ్డే భవాని, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, చేపల హరి, ఇస్మాయిల్, శ్రీ వర్ధన్, చలపతి, స్కూల్ కమిటీ నాయకులు, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు

# బంగ్లాదేశ్ హిందువులకు సంఘీభావంగా శాంతి ర్యాలీ

ప్రజాభూమి, తాడిపత్రి





స్థానిక శ్రీరామ భక్తమండలి ఆధ్వర్యంలో శనివారం బంగ్లాదేశ్ లోని హిందువులకు సంఘీభావంగా శాంతి ర్యాలీ నిర్వహించారు. హిందూ చైతన్య వేదిక సభ్యులు సేవ్ హిందూస్ ఇన్ బంగ్లాదేశ్ బ్యానర్ తో ప్రారంభమైన శాంతి ర్యాలీ గాంధీ సర్కిల్ నుండి సిబి రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ లోని అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది. ఈసందర్భంగా శ్రీరామ్ భక్తమండలి అధ్యక్షుడు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ బంగ్లాదేశ్ లోని హిందువులకు సంఘీభావంగా శాంతి ర్యాలీ చేపట్టామన్నారు. భార్యలను భర్తల కళ్ల ముందే మానభంగం చేస్తున్నారని,తల్లులను వారి బిడ్డల కళ్లముందే అత్యాచారం చేస్తున్నారని ఆరోపించారు. జిహాదీ నరరూప రాక్షసులను ఎవరూ ఆపడం లేదని,కనీసం మాట్లాడటానికి కూడా ఎవరూ ముందుకు రాకపోవడం దారుణమన్నారు.బంగ్లాదేశ్ వ్యవస్థల గురించి వదిలిపెట్టు దామని,సర్వేజనా సుఖినో భవంతుయని ప్రపంచానికి ఆదర్శంగా ఉన్నమన భారతదేశంలో కేవలం భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ లాంటి హైందవ ధర్మ సంస్థలు మాత్రమే బంగ్లాదేశ్ లోని హిందువులకోసం తమ గళం వినిపిస్తున్నాయన్నారు.ఎక్కడో పాలస్తీనాలో తీవ్రవాదులపై దాడి జరిగితే తమ ఇంట్లోవాళ్లు చచ్చినట్టు బాధపడుతూ, గొంతుచించుకొని ఏడ్చేకాంగ్రెస్ పార్టీ గానీ,కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు గానీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గానీ, కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల నాయకులు కానీ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు మద్దతు పలికే న్యూస్ ఛావల్స్ గానీఒక్కమాట అయినా మాట్లాడుతున్నారా అనేది హిందూ సమాజంఆలోచించాలన్నారు.బంగ్లాదేశ్ పరిస్థితులు పక్కన పెట్టండి,మన భారతదేశంలో కూడా జిహాదీ టెర్రరిస్టులు గతంలో ఎంతో మంది హిందువులను హతమార్చినా మనం పట్టించుకోలేదన్నారు.కానీ భవిష్యత్తులో మన భారతదేశంలో కూడా బంగ్లాదేశ్ లాంటి పరిస్థితులు వస్తే మన దేశంలోని కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్ష పార్టీలు అన్నీ కూడా జిహాదీలకే సపోర్ట్ చేస్తాయని,జిహాదీలనే వెనకేసుకొస్తాయని ఆరోపించారు. మొన్నటికి మొన్న కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రషీద్ అల్వీ బంగ్లాదేశ్ లాంటి పరిస్థితులు ఇండియాలో జరిగితే మీరు ఏం చేస్తారని బహిరంగంగా మన ప్రధాని నరేంద్ర మోదీని,కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించాడన్నారు.కాబట్టి ఇప్పటికైనా హిందూ బాంధవులు మారాలని,కళ్లు తెరవాలని,అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్ ఛార్జ్, రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లన్నగారి రామాంజనేయులు, భారతీయ జనతా పార్టీ నేతలు శ్రీరంగయ్య, గంగాధర్ యాదవ్, రాజశేఖర రెడ్డి, రామాంజి యాదవ్, రమణ, శివారెడ్డి, మధు, భరత్, కృష్ణమోహన్, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణార్థమే పాదయాత్ర -తిరుమలకు బయలుదేరిన భక్తులు

## -పాదయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు, గుండుమల

ప్రజాభూమి, హిందూపురం టౌన్



లోక కళ్యాణార్థం హిందూపురం నుండి కలియుగ వైకుంఠం తిరుమలకు పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమని మడకశిర శాసనసభ్యులు, తిరుమల తిరుపతి బోర్డు సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండమల తిప్పేస్వామి పేర్కొన్నారు. హిందూపురం నుండి తిరుమల కు పాదయాత్రగా బయలుదేరే బృందానికి శనివారం జెండా ఊపి వీడ్కోలు పలికారు. అంతకు ముందు స్థానిక పేట వెంకటరమణ స్వామి దేవాలయంలో మూల విరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్న ఉద్దేశంతో గత కొన్నేళ్లుగా హిందూపురం నుండి పాదయాత్ర నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ పాదయాత్ర చేపడుతుండడం, ఇందుకు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారం అందించడం గర్వ కారణమన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంత జీవనం గడపాలన్నారు. భగవంతుని కృపాకటాక్షం లేకుండా ఎలాంటి పనులు ముందుకు సాగవన్నారు. అనంతరం పాదయాత్ర బృందం కన్వీనర్ భాస్కర్ మాట్లాడుతూ, వెంకట రమణ స్వామి కృపా కటాక్షంతో ప్రతియేటా ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారం రోజులపాటు హిందూపురం నుండి వివిధ గ్రామాల గుండా నడిచి కలియుగ వైకుంఠం వెంకటరమణ స్వామిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. పాదయాత్ర కు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కన్వీనర్ వడ్డే అంజినప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జెపికె రాము, డిఈ రమేష్ కుమార్ పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంపై కక్షిదారుల్లో అవగాహన పెంపొందించాలి-అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్పులను గమనించి అందుకు అనుగుణంగా వ్యవహరించాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ న్యాయవాదులకు సూచించారు. ముఖ్యంగా మధ్యవర్తిత్వంపై అటు న్యాయవాదులు అవగాహన కలిగి ఉండడంతో పాటు కచ్చితంగా కూడా దీనిపై పూర్తిస్థాయిలో వివరించాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో మధ్యవర్తిత్వం అనే అంశంపై న్యాయవాదులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవిష్యత్తులో మధ్యవర్తిత్వం కీలక పరిణామంగా మారనున్నట్లు పేర్కొన్నారు. దీనిపై ఇప్పటినుండే సీనియర్ న్యాయవాదులు అవగాహన కల్పించుకోవాలన్నారు. కేసులో ఉన్న ఇరువర్గాల కక్షిదారులను సమస్యపై ప్రశాంత వాతావరణంలో చర్చింపజేసి రాజీమార్గం ద్వారా న్యాయవాదులు మధ్యవర్తిత్వం వహించి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సైతం మధ్యవర్తిత్వం పై ప్రత్యేక దృష్టి సారించి దీనిపై న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ సైతం ఇవ్వడం జరుగుతోందని, ఇలాంటి శిక్షణకు న్యాయవాదులు తప్పనిసరిగా హాజరై అవగాహన కల్పించుకోవాలన్నారు. ముఖ్యంగా సివిల్ తగాదాలపై మధ్యవర్తిత్వం ఎంతో ప్రయోజనంగా దోహద పడుతుందని న్యాయమూర్తి తెలిపారు. ప్రస్తుతం మధ్యవర్తిత్వం కోసం దరఖాస్తు చేసుకున్న న్యాయవాదులకు త్వరలోనే శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. అనంతరం జరిగిన లోక్ అదాలత్ లో బాధితుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ఏపీపీ ఇందాద్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వన్నెరప్ప, సీనియర్ న్యాయవాదులు రఘునాథ్ రెడ్డి, సిద్దు, సత్యనారాయణ, యూసుఫ్, సందీప్, వేణుగోపాల్, లోక్ అదాలత్ సిబ్బంది శారద, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడు ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా మారుస్తాం

**-పరిటాల సునీత**
**-ఉమ్మడి జిల్లాలో మొట్టమొదటిసారిగా రాప్తాడులో చేతి కర్రలు, వాకర్స్ పంపిణీ**
**-ఫ్లోరైడ్ బారిన పడకుండా వాటర్ ప్లాంట్లు తీసుకొస్తామని హామీ**

ప్రజాభూమి, రాప్తాడు



మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని.. మోడల్ ఆసుపత్రిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.శనివారం జాతీయ ఫ్లోరోసిస్ నివారణ మరియు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా రాప్తాడులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలో తొలిసారిగా ప్రభుత్వం తరఫున వృద్ధులకు, వికలాంగులకు చేతి కర్రలు, వాకర్స్, నడుము, మెడ బెల్టులు అందజేశారు. పరిటాల సునీత స్వయంగా వాటిని అందజేసి వారితో నడిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఉమ్మడి జిల్లాలో తొలిసారిగా రాప్తాడులోనే హెల్త్ క్యాంపులు నిర్వహించి వృద్ధులకు, వికలాంగులకు ఎంతో సాయం అందించామని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఉమ్మడి జిల్లాలో తొలిసారిగా రాప్తాడు నియోజకవర్గంలో వృద్ధులకు, వికలాంగులకు వాకింగ్ స్టిక్స్, వాకర్స్, నడుము, మెడ బెల్టులు అందిస్తున్నట్లు చెప్పారు. రాప్తాడు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విషయాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని.. ఆయన్ని కూడా ఇక్కడికి ఒకసారి తీసుకొస్తామని చెప్పారు. మరోవైపు ప్రభుత్వానికి సంబంధించిన 108 వాహనాలు ఇక్కడ వృథాగా పడి ఉన్నాయని... వాటిని ఆటోనగర్ కు తరలించి మరమ్మతులు చేస్తే... ఉపయోగపడతాయని ఆమె సూచించారు.గతంలో ఇక్కడ ఫ్లోరైడ్ ఉన్న కారణంగా రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కువగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరఫున మినరల్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశామన్నారు. కానీ గత ప్రభుత్వంలో వాటిని మూసి వేయించారన్నారు. ఇప్పుడు మరోసారి వాటిని తిరిగి ప్రారంభించి ఫ్లోరైడ్ బారిన పడకుండా ప్రతి ఒక్కరికీ మినరల్ వాటర్ అందిస్తామని పరిటాల సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి ఈ బీదేవి , వైద్యాధికారి శివకృష్ణ వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ మెగా సమావేశం




ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండల వ్యాప్తంగా ఉన్న 72 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు మండల కేంద్రంలోని కేజీబీవీ లో శనివారం పేరెంట్స్ – టీచర్స్ మెగా సమావేశం జరిగింది. మండల వ్యాప్తంగా సుమారు 3500 మందికి పైగా ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలల్లో సమావేశమై విద్యాసంస్కరణల దిశగా పాఠశాల విద్యా ప్రమాణాలను, మౌలిక వసతులు మెరుగుపరుచుకునేందుకు పాఠశాల కమిటీలతో చర్చించుకున్నారు.ఈ సందర్భంగా మొదట ప్రతి విద్యార్థి ప్రతిభాపాటాలను చదివి వినిపించారు.వారిలో దాగివున్న పలు రకాల నైపుణ్యాలను వెలికితీస్తూ వారి భవిష్యత్తు కోసం ప్రణాళికలు గూర్చి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. ప్రతి విద్యార్థి బంగారు భవిష్యత్తుకు సంబంధించి ప్రతి అడుగు పాఠశాల నుండి మొదలవుతుందని ఎంఈఓ రమణప్ప జడ్పీ బాలుర పాఠశాలలో హాజరై పేర్కొన్నారు. అదేవిధంగా ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, టిడిపికన్వీనర్ ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ముదిగుబ్బ బాలికల ఉన్నత పాఠశాల, దొరిగల్లు, వడ్డిపేట, పాతఊరు ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారు. వడ్డీపేట పాఠశాల వంటగదికి షెడ్డు నిర్మిస్తామని మనోహర్ నాయుడు ఉత్తమ నాయుడు లు హామీ ఇచ్చారు. దీంతో ఉపాధ్యాయ బృందం పాఠశాల కమిటీ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాలికల హై స్కూల్ కమిటీ చైర్మన్ చల్ల సూర్యనారాయణ, కొలసాని చంద్ర, గుర్తి నంద, తుమ్మల సురేంద్ర, చిన్న శీనా ఉన్నారు.

# పాఠశాల అభివృద్ధికి విరాళాల వెల్లువ

ప్రజాభూమి, రాప్తాడు



మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే పరిటాల సునీత అధ్యక్షతన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ కార్యక్రమాన్ని శనివారం నిర్వహిం చారు . ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే పరిటాల సునీత ఒక లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు అనంతరం ఎమ్మెల్యేను స్ఫూర్తిగా తీసుకొని స్థానిక తెదేపా నాయకులు ,గ్రామ పెద్దలు విరాళాలను అందించారు సర్పంచ్ సాకే తిరుపాల 50,000, పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి 30,000 , తెదేపా కన్వీనర్ పంపు కొండప్ప 20000 ,తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది 20000 ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది 20000 , గోనిపట్ల శ్రీనివాసులు 10000 ,మాజీ కన్వీనర్ సాకే నారాయణస్వామి 10000 ,ఫీల్డ్ అసిస్టెంట్ శివయ్య 10000 ,వైస్ సర్పంచి మహేష్ 10000 ,గంజి చిట్టి రాముడు 10,000 ,పామెల్ల కిష్టా 10,000,పంపు దుబ్బ నారాయణ 10000 ,హెచ్ఎం సాంబశివుడు 10000 , జెసిబి కుల్లాయప్ప 5000 , ఎంఈఓ మల్లికార్జున 3000 ,ఫారెస్ట్ కోటినాగప్ప 2000 , పామెల్ల ఇంద్రశేఖర్ సరస్వతి విగ్రహానికి 25000 , పామెల్ల పుల్లన్న కొడుకు కొండప్ప 25 వేలు పాఠశాల అభివృద్ధికి చేయూతని అందించారు వీరందరినీ ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందించి ఇలాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోష్ దగ్గర విషయం అని అన్నారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677